# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 97 | ఆదివారం 6-04 -2025 | పేజీలు : 12 | వెల-6








## శ్రీ రామనవమి శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ ప్రజలకు మరియు పాఠకులకు మిత్రులకు

శ్రేయోభిలాషులకు బంధువులకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు

మహేష్ యాదవ్

నంది పత్రిక , పల్లెవెలుగు

డైరెక్టర్

## పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు



షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 5 గంటలకు భద్రాచలం చేరుకోవాల్సిన పవన్

సీతారాముల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలను సమర్పించాల్సిన డిప్యూటీ సీఎం

పర్యటన రద్దు చేసుకున్నట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం

ఏపీ డిప్యూటీ సీఎం వపన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దయింది. రేపు శ్రీరామనవమి సందరరేగా సీతారాముల వారి కళ్యాణానికి పవన్ హాజరు కావాల్సి

నాడు గ్రామాల అభివృద్ధి.. నేడు పీ4తో

పేదలకు అండ

సమాజంలో ఎదిగిన ప్రతి ఒక్కరూ బంగారు

కుటుంబాలను దత్తత తీసుకోవాలి

సొంత కాళ్లపై నిలబడేలా సాయం చేయాలి

ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు

సమస్యలు ఏకరువు పెట్టిన పేదలు

ఆదుకుంటామన్న పారిశ్రామికవేత్తలు

ఓ సామాన్యుడి ఇంటికి చంద్రబాబు

స్వయంగా కాఫీ అందజేసిన సీఎం


# జన్మభూమిలా పీ4




ఆర్థికంగా ఎదిగిన ప్రతి ఒక్కరూ పేదరిక నిర్మూలనకు చేయూతనందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. గతంలో తాను జన్మభూమి కార్యక్రమం నిర్వహించి విజయం సాధించానని, తన పిలుపుతో పెద్దఎత్తున పారిశ్రామిక వేత్తలు, ప్రముఖులు గ్రామాలను అభివ ృద్ధి చేశారని అన్నారు. ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలతో తాను ముందుకు సాగుతానని, ఈ క్రమంలోనే పీ4 కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. సమాజంలో ఎదిగిన ప్రతి ఒక్కరూ వారి వారి స్థాయిలను బట్టి ఈ కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని అభివ ృద్ధి చేయాలని, భవిష్యత్‌లో వారు సొంత కాళ్లపై నిలబడేలా సాయం చేయాలని అన్నారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్ల గ్రామంలో పీ4 కార్యక్రమం కింద ఎంపికైన కుటుంబాలు, పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. గ్రామంలో మొత్తం 41 బంగారు కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి అభివ ృద్ధి చేసే బాధ్యతను ఐదుగురు మార్గదర్శులకు అప్పగించే కార్యక్రమం చేపట్టింది. ఈ సందరరేగా బంగారు కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడించారు. తమ సమస్యలను ఏకరువు పెట్టి, సాయం చేయాలని కోరారు. అనంతరం చంద్రబాబు మార్గదర్శులతో మాట్లాడించారు.



## ఐదేళ్ల బాలికపై అత్యాచారం




విజయనగరం జిల్లా ఓ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలికపై అదే గ్రామానికి 15ఏళ్ల బాలుడు శనివారం అత్యాచారం చేశాడు. వేర్వేరు వీధుల్లో ఉండే బాలిక, బాలుడి కుటుంబాలు స్నేహంగా ఉంటాయి. బాలుడు నిత్యం బాలిక ఇంటికి వస్తుంటాడు. శనివారం ఉదయం కూడా బాలుడు ఆ బాలిక ఇంటికి వెళ్లగా చిన్నారి టీవీ చూస్తూ కనిపించింది. ఇంట్లో తల్లిదండ్రులు లేకపోవడంతో చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. కూలి పనుల నుంచి ఇంటికి తిరిగి వచ్చిన తల్లిదండ్రులకు బాలిక ఏడుస్తూ కనిపించింది. ఏమైందని అడిగితే జరిగిన విషయం చెప్పింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనపై డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్.కోట సీఐ ఎల్.అప్పలనాయుడు విచారణ చేపట్టారు. బాలికను ఎస్.కోట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు ఎస్ఐ నవీన్‌పడాల్ చెప్పారు. తహసీల్దార్ ప్రసాదరావు స్థానిక పోలీసులతో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు.

## పిఠాపురం నియోజకవర్గంలో రెండో రోజు నాగబాబు పర్యటన.

### టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య తోపులాట



పిఠాపురం నియోజకవర్గంలో

నాగబాబు పర్యటన

నాగబాబు పర్యటన సందరరేగా టీడీపీ, జనసేన పోటాపోటీ నినాదాలు


వర్మను ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణుల అసంతృప్తి

## ఆయుధాలు వీడండి మావోయిస్టులకు అమిత్ షా పిలుపు

బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్న అమిత్ షా

2026 మార్చి నాటికి నక్సల్స్ సమస్య అంతమవుతుందన్న అమిత్ షా

ఆయుధాలు పట్టుకొని గిరిజనుల అభివృద్ధిని ఆపలేరన్న కేంద్ర మంత్రి



# బెట్టింగ్ భూతం

## ఐపీఎల్ పోరు.. పందేల జోరు



వీధినపడుతున్న కుటుంబాలు

సింగరాయకొండ కేంద్రంగా మాఫియా

వైసీపీ నేత, పాత నేరస్థులపై నిఘా

పోలీసుల ముమ్మర తనిఖీలు

క్రికెట్ బెట్టింగ్ భూతంవిరుచుకుపడుతోంది . ముఖ్యంగా యువతను బలితీసుకుంటోంది. సెల్‌ఫోన్ల పుణ్యమా అని జిల్లా అంతటికీ పాకి కుటుంబాలను గుల్లచేస్తోంది. జనాల

# జన్మభూమిలా పీ4



క్రక్స్ బయోటెక్ అధినేత రవిచంద్ర మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం గర్వంగా ఉందన్నారు.

వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న తాను తృప్తిగా ఉన్నానని, బంగారు కుటుంబాలకు సాయం చేస్తే మరింత తృప్తి చెందుతానన్నారు. గ్రీన్‌వే గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత తోటకూర శ్రీనివాసరావు, అంబా కోచ్ బిల్డర్ అధినేత రామకృష?, కేసీపీ, సెంథినీ ప్రతినిధులు సీఎం చంద్రబాబు ఆలోచనలను కొనియాడారు. బంగారు కుటుంబాలకు సాయం అందిస్తామని ప్రకటించారు. కంపెనీల ప్రతినిధులు కొందరికి సాయం అందించేందుకు అంగీకరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు స్పందించారు. సమాజం మనకు ఎంత ఇచ్చిందో మనం కూడా సమాజానికి అంత అందించాలని, మొక్కుబడిగా ఎవరూ సాయం చేయాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం మార్గదర్శులను సీఎం సత్కరించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని పెద్దఎత్తున పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని కోరారు.

**ఉపాధికి సహకరించా లి** నా భర్త కూలి పనులు, నేను కుట్టు పనులు చేసుకుంటున్నాం. మాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కష్టపడి వారిని చదివించుకుంటున్నాం. సొంత ఇల్లు, ఇంటి స్థలం కూడా లేవు. నా భర్తకు ఆటో, నాకు కుట్టుమిషన్ ఇప్పిస్తే ఆర్థికంగా నిలదొక్కుకుంటాం. ఇంటి స్థలం, ఇల్లు ఇప్పించాలి.

**– పగడాల నాగరత్నం (బంగారు కుటుంబం), ముప్పాళ్ల**

**చదువు ఖర్చు.. ఆటో, కుట్టు మిషన్** పగడాల నాగరత్నం కుటుంబానికి నేను పూర్తి సహకారం అందిస్తాను. ఆమె భర్తకు ఆటో ఇప్పించడంతో పాటు పని కూడా నేనే కల్పిస్తాను. ఆమెకు కుట్టు మిషన్ ఇప్పిస్తాను. అన్నిటికంటే ముఖ్యంగా ఇద్దరు పిల్లలు స్థిరపడే వరకూ చదివిస్తాను. తద్వారా 15 ఏళ్ల తరువాత ఆ ఇద్దరు పిల్లలు నాలా మార్గదర్శులుగా మారుతారు.

– గోగినేని రవిచంద్ర, క్రక్స్ బయోటెక్ అధినేత (మార్గదర్శి)

అదుతే అవకాశంగా భావిస్తా పీ4 కార్యక్రమం చూడగానే నాకు ఆశ్చర్యం వేసింది. ఇటువంటి కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదు. చంద్రబాబు దార్శనికత వల్లే ఇది ఆవిష్కృతమైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు నేను బంగారు కుటుంబాలను ఆదుకుంటాను. నా మిత్రులు, ఇతర పారిశ్రామిక వేత్తలను కూడా ఇందులో భాగస్వాములను చేస్తా.

**– తోటకూర శ్రీనివాసరావు, గ్రీన్‌వే గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత**

**పాడి గేదెలు కొనివ్వండి** నా భర్త కూలి పనికి వెళతారు. ఇద్దరు పిల్లలు చదువుకుంటున్నారు. వచ్చే ఆదాయం సరిపోవడం లేదు. రెండు, మూడు పాడి గేదెలు కొనిస్తే ఆర్థికంగా ఎదుగుతాను. పిల్లలను చదివించుకోగలుగుతాను.

**– రమాదేవి(బంగారు కుటుంబం)**

**కాఫీలు అందించిన చంద్రబాబు** పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముప్పాళ్లలోని ఒక బంగారు కుటుంబంతో కొద్దిసేపు గడిపారు. కోండ్రు వెంకటేశ్వరరావు అనే వ్యక్తి నివాసానికి వెళ్లి ఆయన సతీమణి వెంకట్రావమ్మ, ఇద్దరు పిల్లలతో మాట్లాడారు. పీ4 ద్వారా ఏ సహాయం చేస్తే బాగుపడతారని వారిని అడిగి తెలుసుకున్నారు. వెంకటేశ్వరరావు తల్లిదండ్రులతో ముచ్చటించారు. వంట గదికి వెళ్లి స్వయంగా కాఫీ పెట్టిన చంద్రబాబు.. వారికి అందజేశారు. వారితో కలిసి ఆయన కూడా కాఫీ తాగారు. ముఖ్యమంత్రి రాకతో వెంకటేశ్వరరావు కుటుంబం సంతోషం వ్యక్తం చేసింది.

**గురుకుల పాఠశాలను సందర్శించిన చంద్రబాబు** ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్ల గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిషన్‌ను తిలకించి, తొమ్మిదో తరగతి విద్యార్థినులు వెన్నెల, కార్తీకలతో ముచ్చటించారు. వారిని వెంటబెట్టుకొని తరగతి గదులు, పరిసరాలు, వంటశాల, వసతి గదులు, స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఫొటోలు దిగారు.

**దళితుల సంక్షేమం కోసం..** తన ఆలోచనలు ఎప్పుడూ 30 ఏళ్ల ముందు చూపుతో ఉంటాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. దళితుల్లో 30 ఏళ్ల క్రితం చాలా సమస్యలు ఉండేవన్నారు. దళితుల్లో వర్గీకరణ అవసరమని ఆనాడే గుర్తించామన్నారు. ఎస్సీలను ఏ, బీ, సీ, డీగా వర్గీకరించాలని ఆలోచించానని చెప్పారు. తాను తీసుకున్న నిర?యం సరైనదేనని సుప్రీంకోర్టులోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పును ఇచ్చిందన్నారు. తిరిగి తానే సీఎంగా ఉన్నప్పుడు ఆ నిర?యాన్ని అమలు చేస్తున్నానని చెప్పారు. దళిత యువకుల కోసం స్టడీ సెంటర్లు, పోటీ పరీక్షలకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. 16.44 లక్షల దళిత కుటుంబాలకు ఉచిత విద్యుత్తును అందజేస్తున్నామన్నారు. 20 లక్షల దళిత కుటుంబాలకు రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా కింద 11.38 లక్షల మంది దళితులకు పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. దళితులకు రూ.862 కోట్ల రుణాలు ఇప్పించామన్నారు.

**మే నుంచి తల్లికి వందనం** మే నెల నుంచి 'తల్లికివందనం' కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తామన్నారు. రైతులకు అన్నదాత కింద రూ.14 వేలను మూడు విడతలుగా ఇస్తామన్నారు. మత్స్యకారులకు రూ.20 వేలు చొప్పున జీవనోపాధికి ఇస్తామని తెలిపారు. వైసీపీ పాలకులు రూ.10లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయారన్నారు. చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించాలని, సంక్షేమ కార్యక్రమాలకు నిధులను కేటాయించాలని, దీనితోపాటు అమరావతి, పోలవరం నిర్మించాలని చెప్పారు

# బెట్టింగ్ భూతం

జేబులకు చిల్లుపడుతుండగా, యాప్‌లలో మాత్రం లక్షలు చేతులు మారుతున్నాయి. గతంలో ఒంగోలు కేంద్రంగా బుకీలు రాకెట్‌ను నడిపించేవారు. ప్రస్తుతం సింగరాయకొండకు మకాం మార్చారని తెలుస్తోంది. అక్కడ వైసీపీ నేత బుకీగా వ్యవహరిస్తూ కొండపి, కందుకూరు, ఒంగోలు ప్రాంతాల్లో పంటర్స్‌ను ఏర్పాటు చేసి పందేలు వేయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎక్కువగా బార్ అండ్ రెస్టారెంట్లు, లాడ్జిలలో మకాం వేసి ఆడేవారిని ప్రోత్సహించి నిత్యం లక్షలు దోచుకుంటున్నారు. అంతేకాదు కొంతమంది హోటల్స్, రెస్టారెంట్లలో పనిచేసే వెయిటర్స్ ద్వారా కూడా బెట్టింగ్‌లు వేస్తున్నారు. యువకులు గ్రూపులుగా ఏర్పడి రూ.500, వెయ్యితో పందేలు మొదలుపెట్టి లక్షల్లో పోగొట్టుకుని దొంగలుగా మారుతున్నారు. ఇలా గ్రామాల వరకు క్రికెట్ బెట్టింగ్ జాడ్యం పాకింది. కొంతమంది సాయంత్రానికి పట్టణాలకు వచ్చి బార్లలో కూర్చొని ఆట పూర్తయ్యే వరకు బెట్టింగ్‌లు వేసి జేబులు ఖాళీ చేసుకొని ఇంటికి వెళుతున్నారు.

**ముఠా గుట్టు బయటపడింది ఇలా...** జరుగుమల్లి మండలానికి చెందిన ఓ యువ కుడు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఈ మేర కు పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన జరుగుమల్లి పోలీసులు దర్యాప్తు చేస్తుండగా బెట్టింగ్ ముఠా గుట్టురట్టు అయింది. తప్పిపోయిన యువకుడు తిరుపతిలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు, అతనిని తీసుకొచ్చి విచారించగా తాను బెట్టింగ్‌లు వేసి డబ్బులు పోగొట్టుకున్నానని తెలిపాడు. పైగా అప్పుల పాలై బెట్టింగ్ రాయుళ్ల ఒత్తిడికి తట్టుకోలేక తప్పించుకు తిరుగుతున్నట్లు తెలిపాడు. దీంతో పోలీసులు బెట్టింగ్ ముఠాపై దాడులు చేసి ఇరవై మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ ముఠా ఒంగోలు, కందుకూరు, కొండపి నియోజకవర్గాలలో ఏజెంట్ల ద్వారా రాకెట్ నడుపుతున్నట్లు విచారణలో వెల్లడైంది. అందుకు సూత్రధారి బుకీగా అవతరామెత్తి గత ప్రభుత్వ హయాంలో రూ.కోట్లు సంపాదించినట్లు తెలుస్తోంది. అదేక్రమంలో వైసీపీ నేత మరి కొంతమందిని భాగస్వాములను చేసుకొని ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ కేసులో ఉన్న నలుగురు ముఖ్యులు పరారీలో ఉన్నారు.

**బెట్టింగ్ జరిగే తీరు ఇదీ..** బుకీలు కొంతమంది (పంటర్స్)ని ఎంపిక చేసుకొని బెట్టింగ్ దందా నడిపిస్తున్నారు. ఆయా ప్రాంతాలలో పంటర్స్ యువత, గతంలో బెట్టింగ్‌కు అలవాటు పడిన వారిని ఎంపిక చేసుకుని వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి యాప్ లింక్‌లు పంపిస్తారు. లింక్‌ల ద్వారా తమ సెల్‌ఫోన్ల నుంచే బెట్టింగ్‌లు వేయిస్తారు. యూజర్ నంబరు, పాస్‌వర్డు మాత్రం పంటర్స్ దగ్గరే ఉంటాయి. వారి ఆధ్వర్యంలోనే బెట్టింగ్‌లు ఆడే వారికే యాప్‌లు ఓపెన్ అయ్యేలా చర్యలు తీసుకుంటారు. లింక్‌లు అన్నీ ప్రైవేటు సర్వర్లతో యాడ్ అయి ఉంటాయి. దీంతో ఆన్‌లైన్‌లో ఇలాంటి వారిని గుర్తించడం కూడా కష్టం. బెట్టింగ్‌లు వేసేవారు 25శాతం పంటర్స్‌కు ఇవ్వాలి. పది వేలు పందెం వేసి గెలిస్తే రూ.7,500 వస్తాయి. ఓడిపోతే పది వేలు చెల్లించాలి. ఇలా బెట్టింగ్‌ల యాప్‌ల షరతులకు అంగీకరించిన వారికే లాగిన్ ఇస్తారు. కాగా కొందరు గెలిచినా సరే డబ్బులు తిరిగి ఇవ్వలేదని సమాచారం. ఓడిపోయిన వారు మాత్రం వెంటనే డబ్బులు కట్టాల్సిందే. లేకుంటే వారికి వేధింపులు తప్పవు. ఇదిలా ఉండగా ఒంగోలు నగరంలో డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు నేత ృత్వంలో 15 పోలీసు బ ృందాలు శుక్రవారం రాత్రి ఆకస్మికంగా 30 ప్రాంతాల్లో తనిఖీలు చేశాయి. 10 మందిని అదుపులోకి తీసుకున్నాయి. వారిలో కొందరి సెల్‌ఫోన్‌లలో బెట్టింగ్ యాప్‌లు ఉండటంతో పాటుగా, కొంతమంది బెట్టింగ్ ఆడుతున్నట్లు కాల్ హిస్టరీని గుర్తించారు బెట్టింగ్ భూతం జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు చెలరేగిపోతున్నాయి. ఐపీఎల్ పోటీలు ఊపందుకోవడంతో పందేలను కూడా జోరుగా సాగిస్తున్నాయి. టాస్ పడ్డప్పటి నుంచి బెట్టింగ్‌లు ప్రారంభించి మ్యాచ్ ముగిసే వరకూ కొనసాగిస్తున్నాయి. ధనాధన్ టోర్నీలో సిక్సర్లు, ఫోర్లతో పరుగుల వరద పారుతుండగా.. బంతిబంతికీ బెట్టింగ్ వేసి అనేక మంది ఆర్థికంగా 'ఔట్' అవుతున్నారు.

# ఆదిత్యాలయంలో.. 'ఆకలి' బాధలు

**దినసరి వేతన ఉద్యోగుల విధుల బహిష్కరణ**

**14 నెలలుగా జీతాల్లేవని ఆవేదన**

**అన్నదాన కేంద్రంలో భక్తులకు తప్పని నిరీక్షణ**

**వారం రోజుల్లో చెల్లిస్తామని మంత్రి అచ్చెన్న భరోసా**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లిలోని ఆదిత్యాలయంలో శనివారం ఆకలి బాధలు కనిపించాయి. 14 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నామంటూ దినసరి వేతన ఉద్యోగులు విధులు బహిష్కరించడంతో కౌంటర్లన్నీ మూతపడ్డాయి. ఫలితంగా అన్నదానం కేంద్రం వద్ద భోజనం కోసం భక్తులు గంటల తరబడి నిరీక్షించి.. ఇబ్బందులు పడ్డారు. వివరాల్లోకి వెళితే.. అరసవల్లి ఆదిత్యాలయంలో 49 మంది దినసరి వేతన ఉద్యోగులు శనివారం ఉదయం విధులను బహిష్కరించారు. '14 నెలలుగా జీతాలు చెల్లించకుండా మాతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. జీతాల కోసం అడిగితే అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు. జీతాలు లేక ఆకలితో అలమటిస్తున్నాం. కుటుంబ పోషణ కోసం ఒక దినసరి ఉద్యోగి భిక్షాటన చేసి.. చివరకు ఆవేదనతో ప్రాణాలు కోల్పోయాడు. మరో ఇద్దరు మానసిక ఒత్తిడికి గురై ఆస్పత్రుల పాలయ్యారు. ఈవోలు తరచూ మారుతుండడం, వచ్చిన అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించడమే ఈ స్థితికి కారణమ' దినసరి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**కౌంటర్లు ఖాళీ** దినసరి వేతన ఉద్యోగుల నిరసన నేపథ్యంలో ఆలయంలో కౌంటర్లు తెరచుకోలేదు. ప్రసాదాల కౌంటర్లు, రూ.100, రూ.300 టిక్కెట్లు అమ్మకం సాగించే కౌంటర్లు, సమాచార కేంద్రం, సేవా కౌంటర్లు, డొనేషన్ల కౌంటర్లు, కార్యాలయంలో విధులు నిర్వహించే ఉద్యోగులు హాజరు కాకపోవడంతో అన్నీ ఎక్కడికక్కడే స్తంభించిపోయాయి. దీంతో ఈవో వై.భద్రాజీ, ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ వారిని కార్యాలయానికి పిలిపించి చర్చలు జరిపారు. ఈ విషయమై ఇప్పటికే దేవదాయశాఖ కమిషనర్‌కు విన్నవించామని, త్వరలోనే అందరికీ జీతాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, విధులకు హాజరు కావాలని ఈవో భద్రాజీ నచ్చజెప్పారు. వారంతా శాంతించి మళ్లీ విధులకు హాజరయ్యారు. ప్రసాదాల తయారీ, అన్నదానం వద్ద ఉదయం 10.30 తరువాత పనులు ప్రారంభించారు. దీంతో అన్నప్రసాద వితరణ ఆలస్యంగా ప్రారంభమైంది. కొందరు భక్తులు గంటల తరబడి నిరీక్షించి ఆకలితో ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి దినసరి వేతన ఉద్యోగుల సక్రమంగా జీతాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

**మంత్రి అచ్చెన్న ద ృష్టికి..** ఆదిత్యాలయంలో సేవలందిస్తున్న సుమారు 35మంది దినసరి ఉద్యోగులు శనివారం సాయంత్రం నిమ్మాడలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడుని కలిశారు. జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నామని తమ బాధలను విన్నవించారు. మంత్రి తక్షణమే స్పందిస్తూ ఎమ్మెల్యే గొండు శంకర్, ఈవో వై.భద్రాజీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం దేవదాయశాఖ కమిషనర్‌కు ఫోన్‌చేసి వారి పెండింగ్ జీతాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నందున సోమవారం ఆఫీసుకు వచ్చిన వెంటనే జీతాలు విడుదలకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు వారం రోజుల్లో జీతాలు అందజేస్తామని మంత్రి అచ్చెన్న.. దినసరి ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. తమ సమస్యపై తక్షణమే స్పందించిన మంత్రి అచ్చెన్నకు వారు క ృతజ్ఞతలు తెలిపారు

# పిఠాపురం నియోజకవర్గంలో రెండో రోజు నాగబాబు పర్యటన..

జనసేన ఎమ్మెల్సీ నాగబాబు పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన పర్యటన సందర్భంగా ఇబ్బందికర పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ఈరోజు కుమారపురం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు, విరవ గ్రామం నుంచి గోకివాడ బ్రిడ్జి వరకు నిర్మించిన తారు రోడ్డును నాగబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేశారు. జై వర్మ, జై టీడీపీ అని టీడీపీ కార్యకర్తలు... జై పవన్ కల్యాణ్, జై జనసేన అంటూ జనసేన కార్యకర్తలు జెండాలు ఊపుతూ నినాదాలు చేశారు. ఒకరినొకరు తోసుకునే పరిస్థితి అక్కడ ఏర్పడింది. ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్చార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని తెలుస్తోంది. నిన్న గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ఏర్పాటు సందర్భంగా కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇరువర్గాలు పోటాపోటీగా నినాదాలు చేశాయి. ఈ క్రమంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు భారీ బందోబస్తుతో నాగబాబు వచ్చారు. అయినప్పటికీ ఈరోజు కూడా నిన్నటి సీన్ రిపీట్ అయింది. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది.

# ఆయుధాలు వీడండి మావోయిస్టులకు అమిత్ షా పిలుపు

మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఆయన ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బస్తర్ గిరిజనుల అభివ ృద్ధిని మావోయిస్టులు ఆపలేరని అన్నారు. 2026 మార్చి నాటికి నక్సల్ సమస్య అంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిశాయని ఆయన అన్నారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. మావోయిస్టులు మనలో భాగమేనని, ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం ఉండదని అన్నారు. ఆయుధాలను చేతబూని స్థానికుల, గిరిజనుల అభివ ృద్ధిని అడ్డుకోలేరని అన్నారు.

# పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు

ఉంది. హైదరాబాద్ లోని నివాసం నుంచి రోడ్డు మార్గంలో సాయంత్రం 5 గంటలకు ఆయన భద్రాచలం చేరుకోవాల్సి ఉంది. రాత్రి భద్రాచలంలో బస చేసి, రేపు స్వామి వారి కళ్యాణానికి హాజరై ఏపీ ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలను సీతారాములకి సమర్పించాల్సి ఉంది. అయితే పవన్ పర్యటన రద్దు అయినట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం అందింది. తన పర్యటన వల్ల భక్తులకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో పవన్ తన పర్యటనను రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఈ నెల 11న ఒంటిమిట్టలో కోదండరాములవారి కళ్యాణోత్సవం జరగనుంది. ఏపీ ప్రభుత్వం తరపున స్వామివారికి ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు.

# శ్రీవారి సేవలో ప్రముఖులు



ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి శక్తికాంత దాస్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం కుటుంబ సభ్యులతో కలిసి మనోహర్ మాత ృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద సత్రంలో అన్నప్రసాదం స్వీకరించారు.

# గంజాయి స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టు

**పోలీసుల అదుపులో ఒకరు.. 126 కిలోలు స్వాధీనం**



ఏజెన్సీ నుంచి విశాఖపట్నం మీదుగా ఢిల్లీకి గంజాయి రవాణా చేస్తున్న ముఠా గుట్టును దువ్వాడ పోలీసులు రట్టు చేశారు. కూర్మన్నపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద 125.9 కిలోల గంజాయితో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు సభ్యులు పరారయ్యారు. డీసీ పీ-2 మేరీ ప్రశాంతి శనివారం తెలిపిన వివరాలు.. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో వస్త్ర వ్యాపారం చేసుకునే భరత్‌సింగ్, రాజ్‌సింగ్ ఇక్కడ ఏజెన్సీ నుంచి గంజాయి తీసుకువెళ్లి విక్రయిస్తే భారీగా డబ్బులు సంపాదించవచ్చని భావించారు. విశాఖలో ఉంటున్న రాజ్‌సింగ్ స్నేహితుడైన ఢిల్లీకి చెందిన అమిత్‌కుమార్‌సింగ్‌ను సంప్రతించారు. ఏజెన్సీలో గంజాయి కొనుగోలు చేసి ఢిల్లీకి రవాణా చేసేందుకు సహకరిస్తే కమీషన్ ఇస్తామన్నారు. దీనికి అమిత్‌కుమార్‌సింగ్ సరేననడంతో గత నెలలో ఏజెన్సీ నుంచి గంజాయి కొనుగోలు చేసి ఢిల్లీ తీసుకువెళ్లారు. భరత్‌సింగ్, రాజ్‌సింగ్‌న్న మరోసారి గంజాయి తీసుకువెళ్లేందుకు ఈ నెల 2న విశాఖ వచ్చారు. ఏజెన్సీకి వెళ్లి 126 కిలోల గంజాయి కొనుగోలు చేశారు. బ్యాగుల్లో గంజాయిని కూర్మన్నపాలెం వద్దకు తీసుకువచ్చిన భరత్‌సింగ్, రాజ్‌సింగ్ దానిని హైదరాబాద్ మీదుగా ఢిల్లీ చేర్చే బాధ్యతను అమిత్‌కు అప్పగించారు. అమిత్ హైదరాబాద్ వెళ్లేందుకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఎక్కిన తరువాత భరత్‌సిం గ్, రాజ్‌సింగ్ విమానంలో ఢిల్లీ వెళ్లాలనుకున్నారు. ఈ క్రమం లో అమిత్ శుక్రవారం ట్రావెల్స్ బస్సు ఎక్కేందుకు కూర్మన్నపా లెం వద్ద వేచి ఉండగా, గంజాయి తనిఖీ స్క్వాడ్‌కు సమాచారం అందింది. దువ్వాడ పోలీసులతో కలిసి అతన్ని అదుపులోకి తీసుకుని, ఆరు బ్యాగుల్లోని 125.9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. భరత్‌సింగ్, రాజ్‌సింగ్ పరారయ్యారు.

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

భారత ప్రధాని నరేంద్ర మోదీకి శ్రీలంక ప్రభుత్వం అత్యున్నత పురస్కారాన్ని అందజేసింది. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే తమ దేశం మిత్ర దేశాధినేతలకు ఇచ్చే అత్యున్నత పురస్కారం 'శ్రీలంక మిత్ర విభూషణ'ను అందజేశారు. దీనిలోని ధర్మ చక్రం ఇరు దేశాల సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. మధ్యలో ఉండే కలశం శ్రేయస్సును, తొమ్మిది విలువైన రత్నాలు ఇరు దేశాల మధ్య శాశ్వతమైన స్నేహాన్ని సూచిస్తే... సూర్యుడు, చంద్రుడు కాలాతీత బంధానికి సూచిక. ఇలా ఇవన్నీ ఇరు దేశాల మధ్య సాంస్క ృతిక, ఆధ్యాత్మిక బంధాన్ని సూచిస్తాయి. కాగా, ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటన కోసం శ్రీలంక వెళ్లిన విషయం తెలిసిందే.

# సమరసతకు నిలువెత్తు రూపం బాబు జగ్జీవన్ రామ్



## -విశ్వ హిందూ పరిషత్

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 05 . పల్లె వెలుగు ):ప్రముఖ రాజకీయవేత్త దేశభక్తుడు షెడ్యూల్ కులాల వికాసం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నంద్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు స్థానిక నగరంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ నాయకులు బాబు లింగేశ్వరరావు మాట్లాడుతూ 1964వ సంవత్సరం విశ్వ హిందూ పరిషత్ ప్రారంభ దినోత్సవానికి బాబు జగ్జీవన్ రామ్ గారు రాలేకపోయానని బాధ పడిన సంఘటనను గుర్తు చేశారు. ఆహ్వానం ఉన్నప్పటికీ అత్యవసర మంత్రి మండలి సమావేశానికి హాజరగుట వలన రాలేకపోయారని, అయినప్పటికీ హిందువుగా పుట్టి హిందువుగా మరణించేంతవరకు మతమార్పిడులను ఎదుర్కొంటూ సామాజిక సమరసతకై అన్ని విధాల పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యకర్తలు యుగంధర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,సత్యనారాయణ ,మోహన్ కిరణ్ ,శ్రీకాంత్,నరాల అరుణ,మల్లీశ్వరి, మరియు అరుణ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామమలలో పోలీసులు పల్లె నిద్ర



లేపాక్షి సత్యసాయి జిల్లా ఏప్రిల్ 5 పల్లె వెలుగు అసలు పోలీసులు పల్లెనిద్ర అంటే ఏంటి? పోలీసులు రాత్రి సమయం పల్లె లో కి పోయి రచ్చ బండ సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్తుల కు శాంతి భద్రతల గురించి అవగాహనా కల్పించి ఫ్రెండ్లీ పోలీస్ వాతావరణం కల్పించడం. పోలీసులకు ప్రజలకు మధ్య గ్యాప్ లేకుండా చూడడమే. రాత్రి పూటే ఎందుకని, అంటే పగలు జనాలు పొలం పనులు చూసుకోవాలి. కదా?

**ఇక పోలీసు విషయం ని వస్తే** పోలీసులు సదా ప్రజా సేవలో వాళ్లకు రాత్రి లేదు పగలు లేదు. ఇక అసలు విషయనికి వస్తే లేపాక్షి మండలం పి. సడ్లపల్లి గ్రామం లో పోలీస్ ఉన్నతాదికారు ల ఆదేశాల మేరకు హిందుపురం డీ. యస్. పీ. కే వి మాహేష్, రూరల్ సీ. ఐ. జనార్దన్, యస్. ఐ. నరేంద్ర పోలీస్ సిబ్బంది తో శుక్రవారం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీ.యస్. పీ.రచ్చ బండ సమావేశాని ఏర్పాటు చేసి, శాంతి భద్రత లపై, చిన్న పిల్ల ల నేరాలపై మొదలయిన వాటిపై ప్రజలకు అవగాహనా కల్పించారు.

## గ్రామీణ ప్రాంతాలకు 4 జి నెట్ వర్క్ 6 బిఎస్ఎన్ఎల్ టవర్లు మంజూరు చేయించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 05. పల్లె వెలుగు ):గ్రామీణ ప్రాంతాలకు సెల్ టవర్ సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు 4 జి నెట్ వర్క్ బి ఎస్ ఎన్ ఎల్ కొత్త 6 టవర్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మంజూరు చేయించారు. శనివారం నందికొట్కూరులోని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టెలికామ్ సంస్థ బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, మాజీ జడ్ పి టీ సి నాగేశ్వరావులు మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక కృషితో 6 బి ఎస్ ఎన్ ఎల్ టవర్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సహకారంతో ఆత్మకూరు డివిజన్ పరిధిలో 6 బిఎస్ఎన్ఎల్ 4 జి టవర్లు మంజూరు అయినట్లు వివరించారు. నందికొట్కూరు, ఆత్మకూరు నియోజకవర్గాలలో ఎన్నికల సమయంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలు సరైన నెట్వర్క్ టవర్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారని, నేను ఎంపీ గా గెలిచిన వెంటనే మీ సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇవ్వడం, వాటిని మంజూరు కూడా చేయించడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి మా గ్రామాల ప్రజల తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నామని కురువ రమేష్, నాగేశ్వరావులు చెప్పారు. బి ఎస్ ఎన్ ఎల్ 4 జి నెట్ వర్క్ 6 టవర్లు గ్రామీణ ప్రాంతాలకు మంజూరు కావడం ఆనందం గా ఉందన్నారు. మిడుతూరు మండలంలోని దేవనూరు గ్రామంలో 1 , రోళ్ళపాడు గ్రామంలో 1, జలకనూరు గ్రామంలో 1, కొత్తపల్లి మండలంలోని ఎర్రమఠం గ్రామంలో 1, అదేవిధంగా ఆత్మకూరు పట్టణంలో 2 టవర్లు మంజూరు అయ్యాయని వారు వివరించారు. ఈ టవర్ల నిర్మాణం 6, 7 నెలలలో పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని అనుమతులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేయించారన్నారు.



## పరిటాల సునీత వ్యాఖ్యలపై భానుమతి భారీ స్పందన



రాప్తాడు అనంతపురం జిల్లా పల్లె వెలుగు ఏప్రిల్ 5 రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ మధ్యలో చేసిన వ్యాఖ్యలను మధ్యల చెరువు సూరి సతీమణి శ్రీమతి గంగుల భానుమతి శనివారం తీవ్రంగా ఖండించారు హత్యలు చేయడం, ఆపైన వారికి సానుభూతులు తెలపడం పరిటాల కుటుంబానికి అలవాటైన పని అని భారీగా విమర్శించారు ఇకపోతే పరిటాల రవి హత్యతో వైయస్ జగన్ కు ఎలాంటి సంబంధం లేదని కుండ బద్దలు గొట్టి ట్టినట్లు చేసి చెప్పారు. మధ్యల చెరువు సూరితో సహా అనేక మందిని పరిటాల కుటుంబం పొట్టన పెట్టుకుందని మండిపడ్డారు.

# విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు





### అనుమానితుల ఇళ్లలో తనిఖీలు.

### అల్లర్లు.. గొడవల జోలికి వెళ్ళకండి.

### చట్టవ్యతిరేక కార్యకలపాలకు దూరంగా ఉండండి.

కర్నూలు పల్లె వెలుగు...... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పై కర్నూలు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లా గా తీర్చిదిదాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. ఈ సంధర్భంగా శనివారం కర్నూల్ డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు, స్పెషల్ పార్టీ , ఆర్ముడు పోలీసులు బృందాలుగా ఏర్పడి కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రౌడీషీటర్స్, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్ మొదలగు వారి ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. వీకర్ సెక్షన్ కాలనీ వీధిలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఎరుకలి నరసింహ వద్ద 20 ప్యాకెట్ల స్టోర్ రైస్ లభించగా కేసు నమోదు కోసం స్వాధీనం చేసుకున్నారు. వాహన పత్రాలు సరిగా లేని 10 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీకర్ సెక్షన్ కాలనీ సెంటర్ లో ప్రజలతో కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఎవరూ కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాల జోలికి వెళ్ళకూడదని, నేరాలు చేసే వారి గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ తనిఖీలలో కర్నూల్ నాల్గవ పట్టణ సిఐ మదు సుధన్ గౌడ్ , కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, కోడుమూరు సిఐ తబ్రేజ్ మరియు కర్నూలు సబ్ డివిజన్ ఎస్ఐలు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాల మీదుగా ప్రతేక రైలు



ఉమ్మడి అనంతపురం జిల్లా ఏప్రిల్ 5 పల్లె వెలుగు వేసవి సెలవులు వచ్చినాయి అంటే జనాలకు గుర్తొచ్చేది చల్లగా ఉంటే ప్రాంతాలు మరి ముఖ్యంగా ఊటీ, కొడైకెనాల్, సిమ్లా మొదలైన చల్లని ప్రాంతాలు. బస్సులో సుదీరి ప్రయాణాలు చేయడం చాలామంది ఇష్టపడరు రైలు ప్రయాణం చాలా సౌకర్యమైనది మరియు చాలా చౌక బారినది. పేద ధనిక తేడా లేకుండా అందరికీ అందుబాటులో ధర లో ఉండేది అదే మన రైలు బండి అసలు విషయానికి వస్తే అనంతపురం జిల్లా ప్రయాణికులకు వేసవి సెలవులు దృష్ట్యా రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. బెంగళూరు- కలబురిగి (06519) ల మధ్య ప్రత్యేక వీక్లీ నడపను న్న ట్లు రైల్వే శాఖ శుక్రవారం తెలిపింది. ఈ రైలు ఏప్రిల్ 5, 12, 19, 26 తేదీలలో ప్రయాణిస్తుంది. 6, 13, 20, ఆదివారంలో (06520) కలబురిగి లో ప్రారంభమై యలహంకా, ధర్మవరం, అనంతపురం, గుంతకల్, ఆదోని, మంత్రాలయం రోడ్, రాయచూరు, కృష?, మాదిర్గ మీదుగా వెళ్తుంది.

## ఘనంగా సమతావాది మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు







జమ్మలమడుగు పల్లె వెలుగు ఏప్రిల్ 5 బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమతావాది మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని యం.ఆర్.పి.యస్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణం సివిల్ కోర్టు ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పులమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన యల్.ఐ.సి జమ్మలమడుగు బ్రాంచ్ మేనేజర్ తలారీ వెంకట సుబ్బయ్య గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాబు జగజ్జీవన్ రాం గారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. యస్సి,ఎస్టీ విజలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ స్వాభిమానానికి, కార్యదీక్షకు,పోరాటపటిమకు, సంస్కర్త హృదయానికి,గొప్ప నాయకత్వానికి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ప్రతీక. ప్రత్యేకంగా కుల రాజకీయ వివక్షలపై బాబూజీ తిరుగుబాటు బావుటా. అగ్రశ్రేణి నాయకులకు సైతం సూర్తేనిచ్చే ఆదర్శ వ్యక్తిత్వం బాబూ జగ్జీవన్ రామ్ గారిదని తెలిపారు. అనంతరము ఈ కార్యక్రమానికి సహకరించిన యల్ ఐ సి మేనేజర్ శ్రీ తలారి వెంకట సుబ్బయ్య గారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో యం.ఆర్.పి.యస్ సీనియర్ నాయకులు పాపోడు,రాజశేఖర్,జిల్లా నాయకులు కోట సుబ్బయ్య,మైలవరం మండలాధ్యక్షులు కేసిగాళ్ళ రాముడు, మాదిగ యువసెన అధ్యక్షులు మంటి హరికృష? మాల మహానాడు నాయకులు బరిగేల రాజు,పెరుమాళ్ళ చిట్టిబాబు,దాయది రవి, మేకల ఓబన్న ,యువనాయకులు వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు

## బాబూ జగ్జీవన్ రామ్ జీవితం సూర్తిదాయకం.

### యువత ఆదర్శంగా తీసుకోవాలి.

### బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.



కర్నూలు పల్లె వెలుగు.....భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సంధర్భంగా శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పోలీసు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్ , అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష?మోహన్ లు హాజరై మాట్లాడారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించి, హరితవిప్లవానికి సహాయ సహకారాలు అందించారని , అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం సూర్తిదాయకమన్నారు. యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు జావేద్, నారాయణ, సోమశేఖర్ నాయక్ , ఆర్ ఎస్సైలు , ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం

## వైభవంగా స్వర్ణథోత్సవం



5 ( పల్లె వెలుగు ) శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర?రథోత్సవం నిర్వహించబడింది. ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అన్నాభిషేకం, విశేష పూజలు నిర్వహించబడ్డాయి.

**అనంతరం స్వర?రథోత్సవం జరిపించబడింది.** ఈ స్వర?రథోత్సవంలో ముందులా అర్చకస్వాములు లోకకల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథగూడులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. ఆనంతరం ఉదయం గం. 7.30లకు ఈ స్వర?రథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం మంచి వందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి వంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని ఇరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా రథోత్సవంలో నామసంకీర్తన (భజన) కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాటి స్వర?రథోత్సవంలో అర్చకస్వాములు, వేదపండితులు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.



# ఘనంగా డా. బాబు జగ్జీవన్ రామ్118వ జయంతి వేడుకలు





## -దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విశేష కృషి
## -ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా చర్యలు
## - మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 05 .పల్లె వెలుగు ):** నంద్యాల : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం భారతదేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న విక్టోరియా రీడింగ్ రూమ్ లో ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో ముందుగా జంక్షన్ కూడలిలో ఉన్న కాస్య విగ్రహన్ని కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి , జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం ఏర్పాటు చేసిన సభలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందఠరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలలో పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాలలో అభివ ృద్ధి జగ్జీవన్ రామ్ జయంతి రోజు నుండి మరింత వేగవంతం అవుతాయన్నారు. దేశానికీ ఉప ప్రధానిగా అయన చేసిన సేవలు, అప్పటి చట్టాలు, వివక్ష లేని సమసమాజం ఏర్పాటు చేసిన మహనీయులు బాబుజగ్జీవన్ రామ్ అన్నారు, రక్షణ శాఖకు మంత్రిగా కీలకమైనా నిర?యాలు తీసున్నారన్నారని. దేశం కోసం సమాజం కోసం ఏమైనా చేయడానికి తనకి విద్య అవసరం అని గుర్తించిన మహనీయులు జగ్జీవన్ రామ్ అన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనలో అందరూ ముందుకు సాగి పిల్లలకి మంచి విద్యను అందించాలన్నారు. ప్రజలను గుండెల్లో పెట్టుకొని పరిపాలించే నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. స్వేచ్ఛ, స్వతంత్రం తో పరిపాలన అందించాలనే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. డా: బి.ఆర్ అంబేద్కర్ ఒక దళితులకే నాయకులు కాదు మనందరికీ నాయకులు అన్నారు. ప్రధాన కేంద్రంలో మంచి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు సేవలు అందించే దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు.నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఈరోజు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివ ృద్ధి పధకాలు వివరించారు.జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా అభివ ృద్ధి కోసం మంత్రుల సూచనల మేరకు జిల్లాలో పలు అభివ ృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘల నాయకులు మాట్లాడుతూ సంక్షేమ అభివ ృద్ధి కార్యక్రమాలు అర్హులకు అందేవిధంగా కార్యరూపం దాల్చడానికి ప్రధాన కారణం ఎందరో మహానుభావులు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుని ఆదర్శనంగా ముందుకు సాగాలన్నారు. బహుజన మహనీయులు ఏప్రిల్ నెలలో జన్మించారన్నారు. భారత దేశానికీ డా. బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధికారులు , దళిత , ప్రజా సంఘాల నాయకులు , ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు , తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి



**కర్నూలు. ఏప్రిల్ 05 . పల్లె వెలుగు):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవ సందఠరేగా, కర్నూలు జిల్లాలోని మొట్టమొదటి విగ్రహం షరీన్ నగర్ నందు, ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల డిసిసి అధ్యక్షులు, లక్ష్మీ నరసింహ , హాజరై కేక్ కటింగ్ చేసి పూలమాలలు వేసి ప్రసంగించడం జరిగింది, డాక్టర్ బాబు జగ్జీవన్ ఆలోచన విధానాలను కాంగ్రెస్ పార్టీ దేశస్థాయిలో, విద్యా వైద్య సామాజిక ఆర్థిక రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసినటువంటి మహెూన్నతమైన పార్టీలో జగజీవన్ రామ్ కి ఉప ప్రధాని పదవి ఇవ్వటం ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు పదవి ఇవ్వటం, కేంద్ర మంత్రి పదవులు దక్కడం హర్షిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అండగా ఉంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సంక్షేమం కోసం పోరాడుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రెడ్డి పోగు రాజ్ కుమార్ జాతీయ ఎస్సీ ఎస్టీ ఐక్య సమితి అధ్యక్షులు, సభాధ్యక్షులు వహించారు, కర్నూల్ నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీ ఎస్ రవీంద్ర బాబు మరియు ఏపీ బెటాలియన్ డి.ఎస్.పి మహబూబ్ బాషా , రాయలసీమ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అనంతరత్నం మాదిగ, %ఊ%అధ్యక్షులు బ్రతకన్నా, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రజాక్ వలి, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి
### బిసిఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్




**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు) ఏప్రిల్ 5 :** కుప్పం మండలం కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం నిర్వహించారు. బి సి ఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా నాయకుడు అని పేర్కొన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో జగ్జీవన్ రామ్ చురుగ్గా పాల్గొనేవారన్నారు. బీహార్లోని చాంద్వాలో ఒక దళిత కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే వివక్షను ఎదుర్కొన్నారని తెలిపారు. అయినా కలకత్తా విశ్వవిద్యాలయంలోని ఉన్నత విద్యను అభ్యసించి పట్టభద్రుడు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో , ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ భాస్కరన్, విభాగాధిపతులు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను త్వరగా పూర్తి చేయాలి: ఉత్తమ్ కుమార్ రెడ్డి

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సత్వరం పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశను ఈ సంవత్సరం డిసెంబరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందఠరేగా మంత్రి మాట్లాడుతూ, నార్లాపూర్, ఏదుల జలాశయాల మధ్య ఉన్న రెండో ప్యాకేజీ పనులను వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. కాలువల నిర్మాణ పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. జలాశయాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. డిసెంబర్ నాటికి పనులన్నీ పూర్తి చేసి 50 టీఎంసీల నీటిని నిల్వ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

సబ్ స్టేషన్ల పనుల నిమిత్తం ట్రాన్స్‌కోకు రూ. 262 కోట్లు విడుదల చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. జులై నెలలో పంపుల డ్రై రన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూరాల ప్రాజెక్టులో పూడికతీత పనులు చేపట్టాలని నిర?యించినట్లు పేర్కొన్నారు.

## రామాయణ చరిత్రను అక్షరాలతో రాస్తూ శ్రీరాముని చిత్రం.
### -కళారత్న చింతలపల్లె కోటేష్



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 05 .పల్లె వెలుగు ):** నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు రాష్ట్ర ప్రభుత్వ కళారత్న చింతలపల్లె కోటేష్ శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని %ూ%3 డ్రాయింగ్ షీట్ మీద మైక్రో పెన్ను తో 3 గంటల సమయంలో ఎటువంటి గీతలు లేకుండా రామాయణం చరిత్రను తెలుగు అక్షరాలతో రాస్తూ శ్రీరాముని చిత్రం వేశారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ఈ చిత్రంలో శ్రీరాముడు జననం నుండి శ్రీరామ పట్టాభిషేకం వరకు రాశాను అని అన్నారు. శ్రీ మహా విషు?వు త్రేతయుగం లో శ్రీరాముడిగా లోక కళ్యాణం కోసం అవతరించాడు. శ్రీరామచంద్రుడు సద్గుణవంతుడు, ఆదర్శప్రాయుడు. తండ్రి మాట జవదాటాని తనయుడుగా, సోదరులను అభిమానించే మంచి అన్నగా, ఒకటే మాట, ఒకటే బాణం, ఒకటే సతి. సీతదేవి దూర మైనప్పుడు తన కోసం పరితపించే భర్తగా, ప్రజల సంక్షేమం కోసం వారి మాటలకు విలువ ఇచ్చిన రాజుగా, ఎక్కడ ధర్మం తప్పకుండా మనిషి అనే వాడు ఇలా జీవించాలని లోకానికి చాటిచెప్పిన కారణజన్ముడు రాముడు. ఆ కోదండ రాముణి? గురించి ఎన్నో బొమ్మలు వినూత్న మైన రీతిలో వేసాను. ఈ సారి ఆ రామయ్య కథను తెలుగు అక్షరాలతో రాస్తూ శ్రీరాముని చిత్రం వేసాను. రామచంద్రుని గురించి ఎన్ని సార్లు బొమ్మలు వేసిన తనివి తీరలేదు. రామ కథ ను ఎన్ని సార్లు విన్న వినాలనిపిస్తుంది. అందరికి ఆ రామయ్య ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. అందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు.

## తితిదే ఆధ్వర్యంలో నాలుగు కేంద్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 05 .పల్లె వెలుగు ):** తిరుమల తిరుపతి దేవస్థానము నుండి ఆర్థిక సహకారంతో నిర్మాణమయిన ఎస్సీ, ఎస్టీ మత్స్యకారుల ప్రాంతాలలో నిర్మాణమైన శ్రీ రామాలయం మరియు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానాలలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 312 దేవస్థానాలలో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు, ఇందులో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాలుగు కేంద్రాలలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ సందఠరేగా తిరుమల నుండి వచ్చిన రక్షాకంకణాలు, గోవింద నామాలు కార్డులు, కుంకుమ ప్రసాదంతోపాటు వడపప్పు, పానకం, భజన, అలంకరణ తదితరాలకోసం 3000-00 రూపాయలు అందించారు. కొలిమిగుండ్ల మండలం, నందిపాడు గ్రామంలోని శ్రీరామాలయం,

కొలిమిగుండ్ల మండలం, బెలుం సింగవరం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, ఆళ్లగడ్డ మండలం, బత్తలూరు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం, కొత్తపల్లి గ్రామం మరియు మండలం, శ్రీభ్రమరాంబ చెంచుగూడెంలోని శ్రీ రామాలయాలలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్రాంత వైద్య అధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు, కొత్తపల్లి శ్రీ రామాలయం కమిటీ అధ్యక్షులు యం.హనుమంత రెడ్డి, ఆయా ఆలయాల అర్చకులు కె.శ్రీనివాసులు, వై. ప్రతాప్, పి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్118వ జయంతి వేడుకులలో మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 5 పల్లె వెలుగు** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకల సందర్భంగా శనివారం అనంతపురం లో ని సప్తగిరి సర్కిల్ లో ఉన్న ఆయన విగ్రహనికి మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పూలమాల లు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆశయ సాధన తో కూటమి పార్టీ ముందుకు వెళతోందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్. డీ. ఓ. కేశవనాయుడు, సోషల్ వెలేఠేర్ జె డీ రాధిక, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అనంత లో హైకోర్టు నాయమూర్తి జస్టిస్ కే సురేష్ రెడ్డి



**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 5 పల్లె వెలుగు** అనంతపురం ఆర్ అండ్ బీ అతిథి గ ృహని కి హైకోర్టు నాయమూర్తి జస్టిస్ కే సురేష్ రెడ్డి శనివారం వచ్చారు. హైకోర్టు నాయమూత్తి ని కదిరి నాయవాదులు మర్యాద పూర్వకంగా కలసి పుషగుచాలు అందజేశారు. కదిరి చుట్టుపక్కల 10మండలాలు ఉన్నాయని, ఇక్కడి ప్రజలు కోర్ట్ కు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. కదిరి లో అదనపు జిల్లా కోర్ట్ ను ఏర్పాటు చేయాలని హైకోర్టు జడ్జి కి వినతి సమర్పించారు.

## జిల్లాలో కొద్దిగా తగ్గిన ఎండలు... కాస్త ఊపిరి పీల్చుకున్న జనాలు....




**ఉమ్మడి అనంతపురం జిల్లా ఏప్రిల్ 5 పల్లె వెలుగు** వర్షాలు పడకు ముందు బయటకు పోవాలంటే భయం విపరీతమైన ఎండలు. కానీ దేవుడి దయవల్ల ఈ మధ్య వర్షాలు బాగా పడినందునా,శుక్ర శనివారాలు ఎండలు కాస్త తగ్గ మొహం పద్దాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గరిష్టంగా 36.5 డిగ్రీల సెల్సియస్ ఉండగా కనిష్ట ఉషో?గ్రత 21.1 డిగ్రీలు గా కొనసాగుతన్నారు. దీనితో గాలి వేగం స్వల్పంగా పెరగడం వల్ల ఆగ్నేయం దిశగా గంటకు 8 నుంచి 12 కిలోమీటర్ల వీస్తాయని, ఉక్కపోత ఎక్కువ ఉంటుందని, ప్రజల జాగ్రత్తగా ఉండాలని, వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## బాబు జగజీవన్ రామ్ తెలంగాణా వేడుకల్లో పాల్గొన్న ఆంధ్రా మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి

**హైదరాబాద్ ప్రతినిధి. ఏప్రిల్ 05. పల్లె వెలుగు ):** తెలంగాణా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో శనివారం 117 వ భారత ఉప ప్రధాని దివంగత బాబు జగజీవన్ రామ్ 117 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగ్ జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా రాష్ట్ర మంత్రులు దామోదరం రాజ నర్సింహా, పొన్నం ప్రభాకర్ లతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి కూడా పూలమాల వేసి నివాళులు అర్పించారు. లబ్బి వెంకటస్వామి తెలంగాణ లో పాల్గొనడం విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి బాబు జగజీవన్ రామ్ సేవలను కొనియాడారు. దళితుల అభివ ృద్ధి కోసం పాటుపడిన మహనీయుడని, అణగారిన వర్గాల అభ్యున్నతి కి పాటు పడిన పోరాట యోధుడు అన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తన 50 ఏళ్ల జీవితంలో 30 ఏళ్ల పాటు కేంద్ర స్థాయిలో ఉన్నత పదవులు పొందారని, కార్మిక శాఖ మంత్రి గా, రక్షణ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, రవాణా మరియు కమ్యూనికేషన్ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా, ఫుడ్ అండ్ అగ్రికల్చర్ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేశారని ఘనత బాబు జగ్ జీవన్ రామ్ కే దక్కుతుందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగ్ జీవన్ రామ్ ని కొనియాడారు.



# పిల్లలపై లైంగిక వేధింపులు జరుగుతున్న పట్టించుకోని ఎంఈఓ






## ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యానికి వత్తాసు పలికే ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి: సిపిఐ డిమాండ్

## చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలి : సిపిఐ.

## బద్వేల్ పట్టణంలో విద్యార్థుల లైంగిక ఘటనలకు కారణమైన ఏవిఆర్ లిటిల్ ఫ్లవర్ స్కూళ్ల గుర్తింపును రద్దు చేయాలి: సిపిఐ డిమాండ్.

**బద్వేల్ ఏప్రిల్ 05 పల్లె వెలుగు :** బద్వేల్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏపీ మహిళా సమైక్య బద్వేల్ ప్రధాన సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది . ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో వరుసగా ప్రైవేటు విద్యాసంస్థలలో చిన్న పిల్లల సైతం లైంగిక వేధింపులకు గురి చేయడం విద్యాసంస్థల అధినేతలకు అవమానసీయ కార్యక్రమాలను విద్యాసంస్థలలో ఇంత దారుణానికి ఒడిగడుతున్న ఉపాధ్యాయులు ఉండడానికి కారణం విద్యాసంస్థలు అధినేతలేనని కనీస పరివేక్షణ లేని విద్యాసంస్థలలో అర్హత లేని ఉపాధ్యాయులు నియమించడం వల్ల ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న విద్యాసంస్థలు అధినేతలను ఇందులో భాగస్వాములు చేసి కేసులు నమోదు చేయాలని ఇలాంటి కార్యక్రమాలు పాల్పడిన ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు విద్యార్థుల తల్లిదండ్రులను ముక్కు పిండి ఫీజులు వసూలు చేసే కార్యక్రమాల మీద ఉన్న శ్రద్ధ విద్యాసంస్థలు నడపడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇందుకు ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడమే కారణమని ఆయన అన్నారు విద్యాసంస్థలు అధినేతలకు ఫీజులే ముఖ్య కారణమని విద్యార్థుల సదువులు గాని వారి యొక్క సౌకర్యాలు గాని జీవో నెంబర్ వన్ ప్రకారం విద్యార్థులకు ఉండవలసిన సౌకర్యాలు మీద ఏమాత్రం ద ృష్టి పెట్టడం లేదని ఆయన అన్నారు విద్యాసంస్థలను క్రమబద్ధంలో నడపడం లో గాని పర్యవేక్షణలో గాని ఏమాత్రం పట్టించుకోకుండా ప్రవేట్ విద్యాసంస్థలకు అమ్ముడుపోతున్న గోపవరం ఎంఈఓ ని తక్షణం విధుల నుంచి తొలగించాలని ఆయన పేరుకే విద్యాసంస్థల అధికారిగా కొనసాగుతూ పట్టినట్టు వ్యవహరిస్తూ ఇప్పటికీ విద్యార్థుల పైన లైంగిక దాడులు జరుగుతున్న బాధ్యత తనది కాదన్నట్టు వ్యవహరిస్తూ ప్రైవేటు విద్యాసంస్థలకు అమ్ముడుపోయి ఈ బాధ్యత నాది కాదు అన్నట్టు వ్యవహరిస్తున్నారని అట్టా కాదనుకుంటే విద్యార్థుల పైన జరుగుతున్న లైంగిక దాడులను చూసి నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నాడు వెనక ఆంతర్యం ఏమిటని ఆయన అన్నారు. పాల్పడిన ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించడమే కాకుండా విద్యాసంస్థల గుర్తింపులను రద్దు చేయాలని ఆయన కోరారు. ఇంతకంటే దారుణమైన ఘటనలో ఏముంటాయని ఘటన జరిగిన స్కూళ్లను ఇంకా ఎందుకు సీజ్ చేయడం లేదని దీనికి కారణం ఎంఈఓ నిర్లక్షణమేనని ఆయన అన్నారు ఇప్పటికైనా తక్షణం ఎంఈఓ ఏ వి ఆర్ లిటిల్ ఫ్లవర్ స్కూళ్లను చీజ్ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తూ ప్రైవేట్ స్కూల్లో పర్యటన కూడా సిపిఐ బ ృందం చేపడుతుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు పెద్దులపల్లి. మహిళా సంఘం నాయకురాలు విజయమ్మ. నవనీతమ్మ.విజయ. సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. సిపిఐ నాయకులు నరసయ్య.రామసుబ్బారెడ్డి.మునిరత్నం.వెంకటేష్. ఏఐవైఎఫ్ నాయకులు ఇమ్మానుయేల్ మహిళలు సిపిఐ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండాదండా అన్నీ తానై...

## సిపిఎం బద్వేల్ రూరల్ కన్వీనర్ దాసరి వెంకటేష్ సేవలు అమోఘం.. పేద ప్రజల ప్రశంసలతో తడిసి ముగ్ధునడైన ప్రజాసేవకుడు వెంకటేష్



**బద్వేలు ఏప్రిల్ 05 పల్లె వెలుగు :** అన్ని తానై సిపిఎం పార్టీ నే నమ్ముకుని కల్లాకపటం లేని..నిరు పేదల పక్షాన నిలిచి.. గూడు నీడా లేని నిరుపేదలకు అండగా నిలిచి.. ఎన్నో భూ పోరాట కార్యక్రమాల్లో అండగా నిలిచి.. తల్లి వంటి పార్టీని తనను నమ్ముకున్న ప్రజలకోసం అహర్నిశలు శ్రమిస్తూ.. పేదలపాలిటి అజాతశత్రువుగా వారి గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్రణ వేసుకునే రీతిలో సేవా కార్యక్రమాలు చేసి శభాష్ దాసరి వెంకటేష్ వెంకటేష్ అనిపించుకున్నాడు.. ఆయన మరెవరో కాదు బద్వేల్ రూరల్ సిపిఎం భూ పోరాట కన్వీనర్ దాసరి వెంకటేశ్వర్లు అని ఆ ప్రశంసలు ఆయనకే చెందుతాయి అని చెప్పుకోవడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.. వివరాలలోకి వెలితే దాసరి వెంకటేశ్వర్లు జన్మించింది కడప జిల్లా అనే కానీ క తన విద్యాభ్యాసం మొత్తం నెల్లూరు జిల్లా మర్రిపాడు మండల పరిధిలోని చింఛులూరులో గల పాఠశాలలో ఏడవ తరగతి వరకు విద్యను అభసించి.. తదుపరి పదవ తరగతి మర్రిపాడు మండల కేంద్రంలో గల బారుల వసతి గ ృహం నందు ఉంటూ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో తన పదవ తరగతి విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి.. మొదటినుండి తనలోని సేవా ద ృక్పథాన్ని సిపిఎం పార్టీ వైపు అడుగులు వేస్తూ.. పేద ప్రజల యొక్క కష్టాలను అతి దగ్గర నుండి చూస్తూ.. వారి యొక్క జీవనస్టైలిని మెరుగుపరిచే దిశగా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ..ఒక సామాన్య కార్యకర్తగా మొదలెట్టి.. నేడు నియోజకవర్గ స్థాయిలో ఓ మంచి గుర్తింపు కలిగేందుకు ఆయన పడ్డ కష్టం శ్రమ ఎనలేనిది.బద్వేల్ నియోజకవర్గంలోని సుమారు ఐదు నుండి ఏడు పేదల యొక్క నూతన కాలనీలు ఏర్పాటులో ఆయన శ్రమ ఎనలేనిది.. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటి కాదు రెండు కాదు మరెన్నో ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేస్తూ..పలుభూపోరాట కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ.. "శభాష్ దాసరి వెంకటేష్" అంటూ పలువురి యొక్క ప్రశంసలను అందుకుంటూ... అదేవిధంగా ముమ్ముందు మరెందరో పేదల యొక్క జీవనస్థలిని మెరుగుపరిచేతిస్తూగా అడుగులు వేయాలని పలువురు అనలిస్టులు ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు.

## వసంతోత్సవంతో ముగిసిన చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవాలు



**బనగానపల్లె ఏప్రిల్ 5 పల్లె వెలుగు** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఉగాది రోజు ప్రారంభం అయిన జ్యోతి మహోత్సవాలు నేటి వసంతోత్సవం తో ముగిశాయి . ఇందులో భాగం గా శనివారం ఉదయం అమ్మవారికి అభిషేకది నిత్యార్చన కైంకర్యం,మహా మంగళ హారతి పూర్తి అయిన తరవాత శ్రీ శ్రీ భూ సమేత శ్రీ చెన్నకేశవ స్వామి మరియు చౌడేశ్వరి అమ్మవార్ల వసంతోత్సవం, అవభ ృత స్నానం జరిగినవి.ముందుగా వసంతోత్సవం నిర్వహించి అటు తర్వాత ఆలయం ఎదురుగా ఉన్న కోనేరు వద్దకు తీసుకొని వెళ్ళి అక్కడ అవభ ృత స్నానం నిర్వహించడం జరిగింది. ఇందులో ఆలయ కార్యనిర్వహణాధికారిణి మరియు అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ ,మాజీ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి అమ్మవారి ఉత్సవాలను జయప్రదం చేసేందుకు సహకరించిన దిగ్విజయం చేసిన ప్రతి శాఖకు, భక్తులకి ,గ్రామ ప్రజలకి,ప్రత్యేకించి పోలీస్ శాఖ వారికి పారిశుధ్య శాఖ వారికి మీడియా వారికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియచేశారు. భక్తులందరి పై అమ్మవారి ఆశీస్సులు పరిపూర?ం గా ఉండాలని కోరుకున్నారు.



# వైసీపీ శ్రేణులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న వారి నెవ్వరిని వదలం

## మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె ఏప్రిల్ 5 పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి శ్రేణులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ దాడులు చేస్తున్నారని అధికారులు కూడా వారికి సహకరిస్తున్నారని అయితే తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శనివారం అవుకు పట్టణంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అవుకు మండలం పరిషత్ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ రెడ్డి , అవుకు మండల వైఎస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి , ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల నూతన వైఎస్ఆర్ పార్టీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని నియోజకవర్గంలో వైయస్సార్సీపీ శ్రేణులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కూటమి నాయకులను ఏ ఒక్కరిని విడిచి పెట్టే ప్రసక్తే ఉండదని కార్యకర్తలు శ్రేణులంతా ధైర్యంగా ఉండాలని అన్నారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్న అధికారులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2. 0 చూపిస్తానన్న మన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడా వైయస్సార్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం.... ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అందిస్తామంటూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలకు ఎగనామం పెట్టి ప్రజలను నిలువునా మోసం చేశారని మోసపూరిత ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.



# రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిభందనలపై అవగాహన సదస్సు




## -రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**నంద్యాల క్రైమ్. ఏప్రిల్ 05 . పల్లె వెలుగు ):** నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కర్నూలు రేంజ్ డీఐజీ కోయ.ప్రవీణ్ ఆదేశాలమేరకు ప్రతి శనివారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిభందనలపై పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనే ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలనలతో జిల్లా వ్యాప్తంగా అన్నీ పోలీసు స్టేషన్ ల పరిదులలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆద్వర్యంలో నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు సుమారు 100 మంది ఆటో డ్రైవరులతో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిభందనలతో పాటు నంద్యాల పట్టణానికి చెందిన మరియు ప్రతి రోజు నంద్యాల పట్టణానికి వచ్చే సీరియల్ నెంబర్ లేని ఆటోలకు నంబర్లు ఇచ్చి అవగాహన కల్పించారు.నంద్యాల టౌన్ నందు ట్రాఫిక్ పోలీసు అదికారులు ఆటో లకు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.సెలోఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు.మద్యం సేవించి వాహనాలు నడుపరాదు.నిభందనలకు వ్యతిరేకంగా వన్ వే లో రాంగ్ రూట్ ప్రయాణం చెయ్యరాదు.ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయడం, డ్రైవర్ కు ఇరు ప్రక్కన ప్రయాణికులను కూర్చోబెట్టుకుని ఆటో డ్రైవ్ చేయడం ప్రమాదకరం.ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయరాదు.రహదారి ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదములు జరగటం వలన మరణాలు అంగవైకల్యాలు సంభవిస్తున్నాయి.కావున ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం వద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా గమ్యం చేరాలని అటువంటి సమయంలో, ఆటోలు ఎక్కువగా పబ్లిక్ ప్రదేశాలలో తిరుగుతుండటం వల్ల, వాటి మీద రహదారి భద్రతకు సంబంధించిన సందేశాలతో కూడిన స్టిక్కర్లు అంటించడం ద్వారా ప్రజలకు పోలీసు వారి సందేశము అందుతుంది అనే ఉద్దేశ్యముతో ఆటోలకు రహదారి భద్రత సూచనలు ఉన్న స్టిక్కర్లు అంటించడము అయినది.



## వెలుగోడు ఆర్నమెంటల్ గార్డెన్ కు నిధులను కేటాయించాలని టూరిజం శాఖ మంత్రి దుర్గేష్ కు వినతి పత్రం సమర్పించిన జనసేన నాయకులు.



**పల్లె వెలుగు వెలుగోడు:** నంద్యాల జిల్లా వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమీపంలో గతంలో ప్రతిపాదిత ఆర్నమెంటల్ గార్డెన్ కు నిధులను కేటాయించి గార్డెన్ పనులను పూర్తి చేయాలని జనసేన పార్టీ శ్రీశైలం నియోజకవర్గం సీనియర్ నాయకులు ధూపం అభిమన్యుడు తమ సహచర నాయకులతో రాజమండ్రి లోని మంత్రి దుర్గేష్ క్యాంప్ ఆఫీసులో మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంత్రితో వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ సమయంలో అప్పటి ప్రభుత్వం ఆర్నమెంటల్ గార్డెన్ కొరకు భూమిని సేకరించిందని, నిర్మాణం పనులు కొద్ది శాతం జరిగినప్పటికీ ఆ తర్వాత ప్రభుత్వాలు నిధులను కేటాయించకపోవడం, పనుల నిర్మాణాలను పట్టించుకోకపోవడంతో గార్డెన్ నిర్మాణ పనులను పూర్తిగా నిలిచి పోయాయని తెలిపామన్నారు. శ్రీశైలం నియోజకవర్గం లో ఎలాంటి పరిశ్రమలు లేవని, ఈ ఆర్నమెంటల్ గార్డెన్ పూర్తి చేస్తే కొంతవరకు ఇక్కడి నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని మంత్రికి వివరించినట్లు ఆయన తెలిపారు. గార్డెన్ కు సేకరించిన స్థలం పక్కనే వెలుగోడు బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండడం, శ్రీశైలం, మహానంది, తిరుపతి వెళ్లే రోడ్డు మార్గం ఉండడం, అంతేకాకుండా కల్వకుర్తి నంద్యాల హైవే కూడా ఇక్కడి నుండే వెళుతూ ఉండడంతో ఆర్నమెంటల్ గార్డెన్ పూర్తి అయితే భవిష్యత్తులో మంచి టూరిజం స్పాట్ గా మారుతుందని మంత్రి కి వివరించినట్లు ఆయన తెలిపారు.ఈ విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ధూపం అభిమన్యుడు తో పాటు ఆత్మకూరు మండలం జనసేన పార్టీ నాయకులు బొజ్జ శేషు కుమార్, పురం హరీష్ లు ఉన్నారు.

## ఘనంగాభారత మాజీ ఉపప్రధాని శ్రీ జగజ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 5 పల్లె వెలుగు .** ఆళ్లగడ్డ పట్టణం ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు జగజీవన్ రామ్ జయంతి వేడుకలుఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ఆయన ఘనతను వక్తలు కొనియాడారు ..ఈ కార్యక్రమం నందు ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు బ్రహ్మం మరియు ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి, కేపీ ఓబులేసు మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు కందల వెంకటేశ్వర్లు మాదిగ మండల అధ్యక్షులు నాగిపోగు బాల ఓబులేసు మాదిగ ఎం ఎస్ పి తాలూకా అధ్యక్షులు నాగిపోగు పెద్దఓబులేసు సీనియర్ నాయకులుఎస్ ఓబులేసు మాదిగ చాగలమర్రి సీనియర్ నాయకులు ఘనమద్దిలేటి దొర్నిపాడు మండల అధ్యక్షులు బాలలింగం ఎం ఈ ఎఫ్ నాయకులు తిరుపతయ్య మరియు కంబగాళ్ల నర్సింహులు ఉయ్యాలవాడ ఎంఆర్ పిఎస్ నాయకుడు సుబ్బారాయుడు.. నాగిపోగు రాజేష్ మరియు నాగిపోగు మల్లికార్జున చింతకుంట నాయకులు కొట్టం బాలు,కందల వెంకటేష్. శ్రీను పాల్గొన్నారు...



## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలి: కుల్లాయి స్వామి



**అనంతపురం (అర్బన్ ) ఏప్రిల్ 5 పల్లె వెలుగు** ఈ రోజుల్లో విద్య వ్యాపారం అయిపోయింది. చాలా విద్యాసంస్థలు అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చేస్తున్నారు. కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సతమతమవుతుంటారు. విద్యార్థులను ఫీజుల కోసం వేధిస్తూ ఉంటారు. ఆ వేదిప్పుడు తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటారు. ఇటీవలే ప్రముఖ ఇంటర్ కాలేజ్ విద్యార్థి మూడవ అంతస్తు మేడ మీద నుంచి దుంకి ఆత్మహత్య చేసుకున్నాడు.

**ఇక అసలు విషయానికి వస్తే,** ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని ఓ ప్రవేట్ విద్యా సమస్య ఎదుట శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ... ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న ప్రవేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవస్థలో మార్పు ఉన్నంతవరకు, దేశంలో ఎన్ని ఉద్యమాలు చేసినా, ఏమి లాభం? ఒక దేశాన్ని నాశనం చేయాలంటే విద్యను వ్యాపారంగా మార్చాలి...మన దేశంలో కూడా అదే జరుగుతోంది. ఇక్కడ ఎవరి స్వార్థం వాళ్ళది.

## సాయిబాబా మందిరంలో జెండా ఉరుసుఉత్సవం



**బనగానపల్లె ఏప్రిల్ 5 పల్లె వెలుగు** శ్రీరామనవమి సందర్భంగా స్థానిక ఎస్సార్బిసి సాయిబాబా మందిరం ప్రాంగణంలో జండా ఉరుసు ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ జెండా ఉరుసు ఉత్సవం కార్యక్రమం మధ్యాహ్నం 3.30 కు.జెండా ఊరేగింపు యాత్ర ప్రారంభం కానుంది.కావున సభ్యులు అందరూ సమయపాలన పాటించి రావాల్సిందిగా కోరుచున్నాము... అందరం కలసి సాయి బాబా వారి చిత్రపటం మరియు జెండా లతో ఊరేగింపు గా బయలు దేరి సాయి బాబా దేవాలయం ఆవరణలో జెండా ఉరుసు ఉత్సవం, పల్లకి సేవ . హారతి కార్యక్రమం ఉంటుందని అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడమైనదని ఈ కార్యక్రమానికి భక్తులందరూ హాజరుకావాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు .

# పుణ్యక్షేత్రాలను సందర్శించుకున్న ప్రముఖులు




**కొత్తపల్లి-పల్లె వెలుగు** మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రాలైన సప్తనది సంగమేశ్వరం, కొలనుభారతి క్షేత్రాలను శనివారం ప్రముఖులు సందర్శించుకున్నారు. సంగమేశ్వరం ఆలయాన్ని కర్నూలు ఆర్డీఓ మల్లీకార్జున దంపతులు సందర్శించుకొని వేపదారు శివలింగానికి ప్రత్యేక పూజలు చేసుకొన్నారు. ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ వారికి ఆలయ విశిష'త, చరిత్రను వివరించారు. కొలనుభారతి క్షేత్రాన్ని కాకనూరు శారద పీఠం పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి స్వామి దర్శించుకున్నారు. స్వామివారికి ఆలయ పురోహితుడు శ్రీనివాసశర్మ ఆలయ సంప్రాదాయంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతీ వంటి విశేష పూజలు చేసుకొన్నారు.

అక్కడే ఉన్న సప్తశివాలయాలను సందర్శించారు. ఆలయ విధులకోసం అర్చకుల మధ్య గతల నెల 24 వతేదిన జరిగిన ఘర్షణపై ఆరా తీశారు. ఆలయంలో ఎటువంటి గొడవలు, ఘర్షణలు లేకుండా విధులు చేసుకోవాలని సూచించారు. ఆలయ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా అందరూ కలిసి కట్టుగా విధులు నిర్వర్తించాలన్నారు. అనంతరం గోకవరం భక్తకన్నప్ప గురుకుల ఆవాసాన్ని సందర్శించి విద్యార్థులను కలసి మంచి విద్యను అభ్యసించాలని సూచించారు. గిరిజన విద్యార్థులు విద్యలో మంచిగా రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు.

## బాబు జగ్జీవన్ రామ్కు భారతరత్న ఇవ్వాలి.



**కొత్తపల్లి- పల్లె వెలుగు** బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కె.నాగరాజు, రామక ృష?, బుడగ జంగాల జిల్లా నాయకులడు జమ్మన్న, ఎంఎస్పీ మండలాధ్యక్షుడు నాగన్నలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందఠరేగా ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ సువిశాల భారత దేశంలో అణగారిన వర్గాలలో పుట్టి అంబేద్కర్ ఆశయాల కోసం పాటుపడుతూ చిన్న వయసు నుండి. నాయకత్వ లక్షణాలు కలిగినటువంటి నాయకుడు బాబు జగజీవన్ రామ్ అన్నారు. ఆయన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఓటమేరగని నాయకుడిగా అత్యధిక కాలం పార్లమెంటరీయన్ గా పనిచేసిన వ్యక్తి అన్నారు. ఈయనకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయన జీవితం ప్రజాసేవకే అంకితం చేసిన చరిత్ర ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన జీవితంలో దళితుల అభివ ృద్ధి కోసం పాటుపడి అనగారినవర్గాలకు అండగా నిలవాలనే తపనతో ఆయన ఎన్నో రకాల సంస్కరణలు తెచ్చి దళితులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వాలను ఎదిరించి నిలిచిన దళితజాతి దార్శనికుడు. బాబు జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఉప ప్రధానగా ఎదిగిన దళిత నాయకుడిగా అగ్రవరా?లను ఎదిరించిన సమర్థవంతమైన నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కనక మాసుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆనకట్ట కుంటకు జలకళ కేసీ పరవళ్ళు పుష్కలంగా నీరు.




**సిరివెళ్ల(పల్లె వెలుగు ) శిరివెళ్ల :** మండల కేంద్రంలోని ఆనకట్టకుంటకు నిండు కుండలా జలకళ వచ్చేసింది. ప్రస్తుత వేసవిలో నీటి ఎద్దడి సమస్య నుండి సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఆనకట్ట కుంటకు కేసి జలాలను మళ్లించి పూర్తిస్థాయిలో నింఅవుతున్నట్లు సిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర, పేర్కొన్నారు. శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ మరియు గ్రామపంచాయతీ వర్కర్లు పారిశుద్ధ్య కార్మికులు ప్రైవేటు కూలీలు పగలు రాత్రి అనే తేడా లేకుండా కేసీ కెనాల్ ప్రధా 16వ లాకు నుండి ఆనకట్ట కుంట వరకు అడ్డంకులను తొలగిస్తూ మూలకంపను చెత్తాచెదారాన్ని లేకుండా నీటి సరఫరాకు క ృషి చేస్తుండడంతో కేసీ జలాలు పరవళ్ళు తొక్కుతున్నాయని లక్కాకుల చంద్ర పేర్కొన్నారు. గతంలో నీటి ఎద్దడికి గురై విలవిలలాడిన శిరివెళ్ల గ్రామ ప్రజలను ద ృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా 25 వేలకు మందికి పైగా జనాభా ఉన్నటువంటి శిరివెళ్ళకు పై భాగంలో తలమానికంగా ఉన్న ఆనకట్టకు నీటిని నింపడం జరిగిందన్నారు. ఆనకట్టలో నీరు ఉంటే శిరివెళ్ల వెంకటేశ్వరపురం గ్రామాలలో భూగఠాజలం పుష్కలంగా అందుతుందన్నారు.బోరు బావులు, చేతి పంపులలో నీరు పుష్కలంగా అంది ప్రజా వినియోగంలోకి వస్తాయని సూచించారు. కేసీ కెనాల్ 16 వ లాక్ నుండి సుమారు 5 కిలోమీటర్లకు పైగా దూరం లో ఉన్న పంట కాలువ ద్వారా నీటిని మళ్లించి కుంటకు నింపేందుకు గ్రామపంచాయతీ సిబ్బంది క ృషి చేసినట్లూ పేర్కొన్నారు. సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర ఏఈ ఇఓ ఇతర అధికారులు సిబ్బంది ఆనకట్ట కుంటలోని నీటిమట్టాన్ని పరిశీలించారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను వ్యతిరేకించండి- సిపిఐ

### రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం - లౌకిక వ్యవస్థను పరిరక్షించుకుందాం.



**బేతంచెర్ల ఎప్రిల్ 5 ( పల్లె వెలుగు ).** ముస్లిం ప్రజల హక్కులను హరించే వక్ాబోర్డు అమెండ్మెంట్ బిల్లు ఏకపక్షంగా ఆమోదించడాన్ని వ్యతిరేకించండని సిపిఐ ప్రజలకు పిలుపునిచ్చింది.కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారం లోకివచ్చినప్పటి నుండి ప్రజా వ్యతిరేక విధాలను అవలంబిస్తూ ప్రశ్నించే వారిని ఈడి ల ద్వారా అణచివేతకు, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,దేశవ్యాప్తంగా ముస్లిం ప్రజల హక్కులను హరించే అమెండ్మెంట్ బిల్లును అన్ని పక్షాల పార్లమెంటు సభ్యులు వ్యతిరేకిస్తున్నప్పటికీ, పార్లమెంటులో ఆమోదించడాన్ని వ్యతిరేకించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె .రామాంజనేయులు పిలుపునిచ్చారు.జిల్లాలోని పట్టణ, మండల, ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శుల సమావేశం,బేతంచెర్ల పట్టణంలోని స్వరూప్ బిల్డింగ్స్ నందు,సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా అధ్యక్షతన జరిగింది.ఈ సందఠరేగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు గారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము రాజ్యాంగ వ్యతిరేక చర్యలు అమలుచేస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోసం, లౌకిక వ్యవస్థ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యాన్ని కాపాడానికి సన్నద్ధం కావడానికి రాజకీయ ప్రచారాన్ని నిర్వహించాలని, రైతుల ఆందోళన ఫలితంగా రద్దు చేసిన నల్ల చట్టాలను తిరిగి దొడ్డిదారిన తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం ఆశిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుండి ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వరకు ప్రచార ఆందోళన సందఠరేగా స్కూటర్ ర్యాలీ నిర్వహించుకోవాలని పిలుపు నిచ్చారు.బిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ డీ లిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలలో లోక్ సభ సీట్లు తగ్గించి,ఉత్తరాది రాష్ట్రాలలో తమ ప్రాబల్యం ఉన్న సీట్లు పెంచుకోవడానికి, భాషా విధానం పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ ముస్లిం ఆస్తులను కార్పొరేటర్స్ శక్తులకు కట్టబెట్టేందుకు, ముస్లింలకు మేలు చేస్తానని ఒకవైపు చెపుతూ,మరో వైపు ముస్లిం లకు చెందిన వక్ా బోర్డ్ భూములను, ఆస్తులను, అమెండ్మెంట్ బిల్లు పేరుతో రాజ్యసభలో ఆమోదించేందుకు దొడ్డిదారిన పాల్పడడం దుర్మార్గమైన చర్య అని అందుకు నిరసనగా ఈనెల 7 తేదీ జిల్లాలోని అన్ని మండలాల్లో నిరసన తెలపాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను చిత్త శుద్ధితో అమలు పరచాలని,పేదలకు ఇళ్ల స్థలాలు, అరులైనవారికి బీసీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారుబిఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ.సుంకయ్య, కే.రాధాక ృష?, కే.భాస్కర్, ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు, పట్టణ మండల కార్యదర్శులు జీ.సోమన్న, శివయ్య, నారాయణ, పి.వెంకటేష్, సుబ్బారెడ్డి, అలంకొండ భాష, ఇస్మాయిల్, రజాక్, మధు, మనోహర్, తిరుమలేష్, దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీకర్, భాస్కర్, ఏసన్న, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.




## ఎదురుపాడులో అంతరాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

**కొత్తపల్లి- పల్లె వెలుగు** మండలంలోని ఎదురుపాడు గ్రామంలో శ్రీరామనవమి పండుగ, రథోత్సవం సందఠరేగా ఈనెల 9 వతేదిన అంతరరాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు (6,6పల్లలోపు విభాగం) జరగనున్నాయి. పోటీలలో పాల్గొను దలచిన వారు 9 వతేది ఉదయం 6:30 గంటల లోపు ప్రవేశ రుసుము రూ.600 చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వహకులు శనివారం తెలిపారు. ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.40వేలు, రెండవది రూ.30 వేలు, మూడవది రూ.20వేలు, నాల్గవది రూ.15వేలు, ఐదవది రూ.10వేలు, ఆరవది రూ.5వేలు, ఏడవది రూ.3వేలు, ఎనిమిదవది రూ.3వేలు దాతల సహాకారంతో ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పందెంలో పాల్గొనే ఎద్దుల జతలకు నిబందనలు వర్తిస్తాయని తెలపారు. పూర్తివివరాల కోసం ఈ నెంబర్లకు 9885036724, 9052059489,9492403152,9676711671 సంప్రదించాలని పేర్కొన్నారు.

## శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహొత్సవం




**పల్లె వెలుగు, ఏప్రిల్ 05** రామనవమి అనేది ప్రధానంగా రాముడి జన్మదిన జరుపుకునే హిందూ పండుగ. చైత్రమాసంలో శుక్లపక్షం 9వ రోజున ఈ రోజును పాటిస్తారు. గ్రే గొరియాన్ క్యాలెండర్ ప్రకారం రోజు సాధారణంగా మార్చి మరియు ఏప్రిల్ నెలల మధ్య వస్తుంది. ప్రతి సంవత్సరం బ్రాహ్మణవమి రోజున శ్రీరాముడు ఆయన భార్య సీతావివాహ వార్షికోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకుంటారు. డోన్ మండలం, కమలాపురం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం. శ్రీరామనవమి సందఠరేగా శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి ముహూర్తము ఆదివారం ఏడో తేదీన మిధున లగ్నం నందు పదకొండు గంటల 45 నిమిషాలకు సీతారామస్వామి వారికి కళ్యాణం జరుగును. ఆది,సోమ, మంగళ, మహా అన్నదాన కార్యక్రము జరుగును. ఆదివారం రాత్రి 9 గంటలకు కోలాటం కార్యక్రమం జరుగును. సోమవారం మధ్యాహ్నం నాలుగు గంటలకు గుండు పందెం బహుమతి 8 తులాల వెండి సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సీనియర్ ఎద్దులకు బండ పందెము నిర్వహించబడును. ఏడవ తేదీన సోమవారం రాత్రి 9 గంటలకు ఎవర్ గ్రీన్ ఈవెంట్స్ ప్రోగ్రామ్స్ హైదరాబాద్ వారిచే నిర్వహించబడును సోమవారం సాయంత్రం ఐదు గంటలకు గుండు పందెం బహుమతి పది తులాల వెండి. మంగళవారం ఉదయం ఏడు గంటలకు కేటగిరి ఎద్దులకు బండ పందెము నిర్వహించబడును మొదటి బహుమతి 50వేల రూపాయలు. ఈ కార్యక్రమాలను గ్రామ పెద్దలు కోరడమైనది.

## వెండి కిరీటం బహుకరణ

### పత్తికొండ అసిస్టెంట్ ఎంపీడీవో ఆఫీసర్ మురళి శ్రీనివాసులు



**పల్లె వెలుగు , ఏప్రిల్ 05** డోన్ పట్టణ కొండపేటలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమాంబేశ్వరి జ్యోతిర్లింగేశ్వర స్వామి దేవస్థానం నందు పత్తికొండ అసిస్టెంట్ ఎంపీడీవో ఆఫీసర్ మురళి శ్రీనివాసులు అమ్మవారికి వెండి కిరీటమును బహుకరించారు.ఈ సందఠరేగా నాగరాజు మాట్లాడుతూ గతంలో కూడా మురళి శ్రీనివాసులు దేవాలయం అమ్మకు ఇనుప కటంజానములను తయారు చేయించారు గత 2024 వ సంవత్సరములు 2025 వ సంవత్సరంలో అమ్మవారికి వెండి కిరీటమును తయారు చేయించి బహుకరించడం జరిగినది అనితెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ పట్టణంలోని ముక్తేశ్వరాలయ ప్రధాన అర్చకులు శ్రీ మల్లికార్జున స్వాముల వారు మరియు డోన్ తాలూకా అర్చకసమైక్య అధ్యక్షులు శ్రీ మల్లికార్జున స్వాముల వారు హాజరయ్యి మురళి శ్రీనివాసులు ఆశీర్వదించారు దేవాలయ తరఫునుండి శేష వస్త్రాలను సమర్పించడం జరిగినది. ఈ సందఠరేగా ఏ నాగరాజు మాట్లాడుతూ శ్రీనివాసులు దంపతుల ఆధ్వర్యంలో అల్పాహార అన్నదాన ప్రసాదమును ఏర్పాటు చేశామని భక్తాదులు వచ్చి ప్రసాద కార్యక్రమంలో పూజా కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం కావించాలని ఆయన కోరారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్

**మహానంది ఏప్రిల్ 05 పల్లె వెలుగు :-** భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి,సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని మహానంది మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి ఏవో శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జీవితం సూార్తిదాయకం అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఎదుగుదల కోసం క ృషిచేసిన మహొన్నత వ్యక్తి అని అన్నారు.ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ హేమ శంకర్,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ పరిశీలన

**మహానంది, ఏప్రిల్ 05 పల్లె వెలుగు –** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాక ృష? విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ గదులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశీలకులు హైమేశ్వరరావు శనివారం పరిశీలించారని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య తెలిపారు.ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ గదులను పరిశీలించి ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు.అనంతరం మండల విద్యాశాఖ సిబ్బందితో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్ఓ దస్తగిరి రెడ్డి, ఎంఐఎస్ సిఓ శివరామక ృష?, డిటిపి దుష్యంత్, సి ఆర్ పీస్ తిమ్మయ్య, నూరుల్లా, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో 2.16 కోట్ల పంట నష్టం, ప్రాథమిక అంచనా : ఉమామహేశ్వరమ్మ

**అనంతపురం జిల్లా ఏప్రిల్ 5,పల్లె వెలుగు దినపత్రిక** అనంతపురం జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా సుమారు ?2.16 కోట్ల పంట నష్టం వాటిలినట్లు జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ ప్రాథమికంచిన వేశారు. ఎల్లనూరు, సింగన మల్ల, గార్లదిన్నె, పెద్దవడుగూరు, తాడిపత్రి, తదితర మండలాలలో పంట నష్టం వాటిలినట్లు గుర్తించామన్నారు. ఒసే అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలోకి వెళ్లి అంచనా వేసినట్లు తెలిపారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డు ప్రకటించాల్సిందే.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు డిమాండ్

దూవురు పల్లె వెలుగు) ప్రతినిధి ఏప్రిల్ 5 భారత మాజీ ఉప ప్రధాని మరియు కేంద్ర మంత్రి శ్రీ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి సందరరేగా కడప జిల్లా దువ్వూరు మండల పరిధిలోని ఎస్సీ వసతి గృహా విద్యార్థుల ఆధ్వర్యంలో వేడుకలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించిన తర్వాత విద్యార్థులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఎదుగుదల కోసం స్వేఛ్ఛ సమానత్వం సౌభ్రతతం కోసం ఎనలేని క ృషి చేశారని ఇలాంటి మహనీయులని ఈనాటి పాలకులు ద ృష్టిలో పెట్టుకొని దేశ పౌరులపట్ల, దేశంపట్ల మెరుగైన విద్య వైద్య విధానాలని మెరుగుపరిచే విధంగా క ృషి చేయాలని వారు పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ గారు అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల సమాన హక్కులకోసం నిరంతరం పోరాడి స్వాతంత్ర్య సమరయోధుడిగా అనేక సేవలను అందించారని వారు పేర్కొన్నారు. ప్రస్తుత పాలకులు దేశంలో కుల, మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని వారు తెలిపారు. దేశ స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రల గురించి పాఠ్యపుస్తకాలలో చేర్చడంతో పాటు ప్రత్యేక క్విజ్ పోటీ నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. కొఠారి కమిషన్ చెప్పిన విధంగా ఈ దేశ భవిష్యత్తు తరగతి నాలుగోడల మధ్య రూపుదిద్దుకుంటున్న అన్న మాటను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని స్ఫూర్తిదాయకంగా తీసుకొని విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ జిల్లాల ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు పోరాటాలకు సిద్ధం కావాలని అలాగే ఉచిత విద్య ఉచిత వైద్యం తోపాటు ఈ దేశ భవిష్యత్తు కోసం విద్యార్థులు ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజుతో పాటు, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు అజయ్ బాబు, రైతు సంఘాల సమన్వయ వేదిక కన్వీనర్ వీరనారాయణ రెడ్డి , ఆనంద్ ,గోపాల్ ,బుజ్జి తోపాటు విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేశారు.



## ఘనంగా సమతావాది మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు



జమ్మలమడుగు పల్లె వెలుగు ) ప్రతినిధి ఏప్రిల్ 5 బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమతావాది మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని యం.ఆర్.పి.యస్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణం సివిల్ కోర్టు ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పులమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ముఖ్య అతిధిగా వచ్చిన యల్.ఐ.సి జమ్మలమడుగు బ్రాంచ్ మేనేజర్ తలారీ వెంకట సుబ్బయ్య గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాబు జగజ్జీవన్ రాం గారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.యస్సి,ఎస్టీ విజలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ స్వాభిమానానికి, కార్యదీక్షకు,పోరాటపటిమకు, సంస్కర్త హ ృదయానికి,గొప్ప నాయకత్వానికి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ప్రతీక. ప్రత్యేకంగా కుల రాజకీయ వివక్షలపై బాబూజీ తిరుగుబాటు బావుటా.అగ్రశ్రేణి నాయకులకు సైతం స్ఫూర్తినిచ్చే ఆదర్శ వ్యక్తిత్వం బాబూ జగ్జీవన్ రామ్ గారిదని తెలిపారు.అనంతరము ఈ కార్యక్రమానికి సహకరించిన యల్ ఐ సి మేనేజర్ శ్రీ తలారి వెంకట సుబ్బయ్య గారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో యం.ఆర్.పి.యస్ సీనియర్ నాయకులు పాపోడు,రాజశేఖర్,జిల్లా నాయకులు కోట సుబ్బయ్య,మైలవరం మండలాధ్యక్షులు కేసిగాళ్ళ రాముడు, మాదిగ యువసెన అధ్యక్షులు మంటి హరిక ృష? మాల మహానాడు నాయకులు బరిగేల రాజు,పెరుమాళ్ళ చిట్టిబాబు,దాయది రవి, మేకల ఓబన్న ,యువనాయకులు వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు

## బాబు జగజీవన్ రావు గారి విగ్రహాని ఏర్పాటు చేయాలని ఆయన 118 వ జయంతి ని పురస్కరించుకొని అధికారులకు దళిత విద్యార్థి యువజన ప్రజాసంఘాల విజ్ఞప్తి



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 5 స్థానిక ప్రొద్దుటూరు లోని రాజీవ్ సర్కిల్ నందు గల ప్రజాసంఘాల కార్యాలయ ఆవరణలో ఆధునిక భరత్ నిర్మాత సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ గారి 118 జయంతి కార్యక్రమాన్ని విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు... ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే సమాజాన్ని చదివి, సుభాష్ చంద్రబోస్ చంద్రశేఖర్ ఆజాద్ లాంటి స్వతంత్ర ఉద్యమ నాయకుల ద ృష్టిని ఆకర్షించి, గాంధీజీ స్వతంత్ర ఉద్యమానికి ఆకర్షితుడై, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని పలుసార్లు జైలుకు వెళ్లి వచ్చారని, వ్యవసాయ కూలీల కోసం కేతిహార్ మజ్దూర్ సంస్థను స్థాపించి వారి అభ్యున్నతి పై పాటుపడాలని, దళితులకు ఓటు హక్కు కల్పించేలా క ృషి చేశారని, అంటరానితనం నిర్మూలనకు ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగ సభలో రాతినిధ్యానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారితో కలిసి క ృషి చేశారని, రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ కాపలాదారునిగా , దళితుల విద్య ఉద్యోగ రంగాలలో హక్కులు కాపాడారని.. దేశానికి మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రిగా కార్మికులకు బోనస్ మరియు పదివేల విషయంలో చట్ట రూపకల్పనకు క ృషి చేశారని, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ మరియు రావిడెంట్ ఫండ్ ఉండాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ వాటి చట్ట రూపకల్పనకు ఆయన క ృషి ఎంతో ఉందని, రైల్వే శాఖ మంత్రిగా రైల్వేలలో దళితులకు అవకాశాలను మెరుగుపరిచారని, హరిత విప్లవంలో ప్రధాన భూమిక పోషించారని, ప్రస్తుతం అమలవుతున్న జాతీయ ఆహార భద్రత చట్టం అమలులో ఆయన పాత్ర ఎంతో ఉందని అదే సమయంలో భారతదేశ ఉప ప్రధానిగా సేవలందించి పేరు తెచ్చుకున్నారని నాయకులు తెలియజేశారు.. పాకిస్తాన్తో యుద్ధం జరుగుతున్న సమయంలో సియాచిన్ ప్రాంతంలో పర్యటన చేసి సైనికుల్లో సైనికునిగా మెలిగి భారత సైనికులలో ఉత్సాహాన్ని నింపారని ఆధునిక భారతదేశంలో బాబూజీగా పిలవబడుతున్న బాబు జగ్జీవన్ రామ్ గారి క ృషి ఎంత ఉందని తెలియజేశారు అలాగే ప్రొద్దుటూరు పట్టణం లో బాబు జగజీవన్ రావు గారి సూచిక విగ్రహం ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వని ప్రజాప్రతినిధుల ను జిల్లా అధికారులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ ఎల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు (బ్రహ్మయ్య మాదిగ వర్గం) గద్దం నరసింహులు మాదిగ, విద్యార్థి సంఘ నాయకులు కత్తి ఓబులేసు తోళ్ల జగన్ రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డి, బయన్న లింగమయ్య దాసు నరసింహ శ్రీను తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

## బనగానపల్లెలో ప్రభుత్వ సేవలపై మంత్రి ఆకస్మిక తనిఖీలు

### పౌరసరపాల గోడౌను, బాలికల ప్రభుత్వవసతి గృహాము, ఎస్ ఆర్ బి సి కాలువ లైనింగ్ ను పరిశీలించిన మంత్రి





బనగానపల్లె ఏప్రిల్ 5 పల్లె వెలుగు బనగానపల్లె పట్టణంలో ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందిస్తున్న సేవలపై రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీలు చేశారు. అంతకుముందు ఆయన పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర యోధుడు సమతవాది బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఎస్సార్ బీసీ కాలువ వైపు వెళ్లి కాలువ ముళ్ళ కంపలతో నిండి ఉండటం చూసి వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు పౌరసరఫరాల గోదాముకు వెళ్లి అక్కడ ఉన్న సరుకులను పరిశీలించారు. సరుకులు తీసుకు వెళ్ళేటప్పుడు డీలర్లకు సరైన తూకాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గోదాం ఆర్ ఐ బాలి ఈశ్వర్ కు సూచించారు అనంతరం స్థానిక బాలికల వసతి గృహానికి వెళ్లి విద్యార్థినులకు అందుతున్న మెనూను పరిశీలించారు నేరుగా వంట గదిలోకి వెళ్లి తయారుచేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. అనంతరం . ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందరరేగా సీతారాముల వారి కళ్యాణోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ తనిఖీలలో మంత్రి వెంబడి పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సార్ బీసీ ఇంజనీర్లు గోదాం ఆర్ఐ మరియు ఆయా శాఖల అధికారులు ఆయన వెంట ఉన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ కుల వివక్షత రూపుమాపేందుకు తన జీవితాన్ని అంకితం చేశారు జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి

ఏలూరు చీఫ్ బ్యూరో ఏప్రిల్, 5 పల్లె వెలుగు సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన డా. బాబు జగజ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శనీయులని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. డా. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందరరేగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాక ృష?య్య (చంటి) తో కలిసి స్థానిక ఓవర్ బ్రిడ్జ్ వద్ద డా. బాబు జగజ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ డా. బాబు జగజ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో పాటుపడ్డారని, సమాజంలో అంటరానితనం, ,సామజిక అసమానతలు రూపుమాపేందుకు అలుపెరగని క ృషి చేశారన్నారు. అటువంటి నాయకులను స్మరించుకుని వారి జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాక ృష?య్య (చంటి) మాట్లాడుతూ డా. బాబు జగజ్జీవన్ రామ్ పేదల సంక్షేమానికి క ృషిచేశారన్నారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనం రూపుమాపేందుకు తన జీవితాన్ని అంకితం చేసారని, వారు చూపిన బాటలో నేటి యువత నడిచి సమాజాభివ ృద్ధికి క ృషి చేయాలన్నారుఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయప్రకాశ్, మైనారిటీల సంక్షేమ శాఖాధికారి ఎన్ .ఎస్. క ృపావరం, షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు పొలిమేర హరిక ృష?, మెండెం సంతోష్ కుమార్, దాసరి ఆంజనేయులు, మేతర అజేయబాబు, కలపాల రవి, నేతల



రమేష్ బాబు, ధనియాల శంకర్, ప్రభ ృతులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా

### ముస్లిం సమాజానికి అణగదొక్కాలని కుట్ర




ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 5 రాజ్యాంగాన్ని శాసనాలను అనుసరించి ప్రజలకు న్యాయం చేస్తానని ప్రమాణం చేసిన నాయకులు ఈరోజు అదే రాజ్యాంగ విరుద్ధంగా చట్టాలు తెస్తున్నారు కేంద్ర ప్రభుత్వం ఈ వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలి ఈ బిల్లును సమర్థించిన తెలుగుదేశం పార్టీ ముస్లిం సమాజానికి మోసం చేసింది మసీదులకు వచ్చి ఇఫ్తార్ విందులు చేసిన నాయకులు రేపటి రోజు ఆ మసీదు మీదేనని నిరూపించోకోండి అని అంటారు. దేశంలో ఏ సమస్యలు లేనట్టు ముస్లిం సమాజానికి ఉద్ధరిస్తారట. కాశ్మీర్లో యాభై వేల పండితులకు న్యాయం చేయలేని వారు, చైనా మన దేశ భూభాగం ఆక్రమిస్తుంటే ఏమి చేయలేని వారు, బిల్కిస్ బానును రేప్ చేసి శిక్ష అనుభవించిన వారికీ సన్మానం చేసిన వారు ముస్లిం మహిళకు న్యాయం చేస్తారంటే ఎంత విడ్డూరమో. ముస్లిం శ్రేయస్సు ఈ బిల్లు అని చెప్పేవారు వారి పార్టీల్లో ఎంతమందికి ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా చేసారో సమాధానం చెప్పాలి. తెలుగు దేశం పార్టీ చేసిన ఈ మోసాన్ని ముస్లిం ప్రజలు ఎప్పటికి మర్చిపోరు ఇప్పుడు స్పందించకపోతే భవిష్యత్తు తరాలకు మోసం చేసినవాళ్ళం అవుతాం. ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురుచూడకుండా అందరం కలిసి కట్టుగా పోరాడి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ బిల్లును ఉపసంహరించుకునేలా చేద్దాం. ఈ బిల్లును సమర్తించిన పార్టీలకు రాబోయే ప్రతి ఎన్నికల్లో ఓటు తో గట్టిగా బుద్ది చెప్పలని కోరారు.

# ఏఐవైఎఫ్ జాతీయ 17వ మహాసభల గోడపత్రాలు విడుదల

### మే15 తిరుపతి లో జరిగే బహిరంగ సభకు యువత వేలాదిగా తరలిరావాలి. అందరికీ విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించాలి. సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర




కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ : 5 దేశంలో ప్రతి పౌరుడికి విద్య వైద్య ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని, ఆ బాధ్యతను మరిచి ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదని, యువత ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువజన హక్కుల కోసం పోరాటం చేయాలని భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర పిలుపునిచ్చారు. శనివారం గ్రంథాలయంలో ఏఐవైఎఫ్ జాతీయ 17వ మహాసభలు గోడపత్రాలు విడుదల చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అత్యధిక జనాభా కలిగిన దేశం మనదని అయితే దేశంలో కూడా అత్యధికంగా దాదాపు 65శాతం యువత ఉందని యువశక్తిని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరికి విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పిస్తే దేశం ప్రపంచ దేశాలఅన్నింటి కంటే ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. అయితే ఆ మూడింటిని ప్రైవేటీకరణ చేస్తున్నాయని అన్నారు. సంపద కేవలం కొంతమంది చేతుల్లో పెట్టి అందరికీ సమాన అవకాశాలు కల్పించలేదన్నారు. స్వాతంత్రం లక్ష్యాలు ఏవైతే ఉన్నాయో అవి ఏవి కూడా నేటికి నెరవేరలేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలు ఆస్తులు అన్ని ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేస్తుందన్నారు.సాంఘిక అసమానతలు తొలగించేందుకు రిజర్వేషన్ కల్పించారని రిజర్వేషన్ ఎత్తివేసే , కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేందుకు బిజెపి విధానాలు ఉన్నాయన్నారు. దేశంలో నిరంతరం నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ధరల పెరుగుదలకు అనుగుణంగా సామాన్యుడి జీవన ప్రమాణాలు పెరగలేదన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది డిగ్రీ పట్టభద్రులు అవుతున్నప్పటికీ ఉద్యోగ అవకాశాలు అంతంత మాత్రమే ఉన్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో శాఖలలో ఉన్న ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఉన్నవారితోనే అత్యధిక పనులు చేయించుకుంటూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సాంఘిక ఆర్థిక రాజకీయ మార్పు రావాలంటే యువత ముందు ఉండి పోరాటం చేయక తప్పదన్నారు. యువత తలుచుకుంటే ఏమైనా చేయగలరని అటువంటి యువత దేశ అభివ ృద్ధి కోసం విద్యా వైద్య ఉపాధి అవకాశాల కోసం పోరాటం చేయాలని అందుకు ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు వేదిక కాబోతున్నాయని వారు తెలిపారు. మే 15 తిరుపతిలో జరిగే బహిరంగ సభకు యువత వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ శరత్ కారునిర్వహక కార్యదర్శి నాగేంద్ర ఉపాధ్యక్షులు నవీన్ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముఖులు పూజలు







మహానంది ఏప్రిల్ 05 పల్లె వెలుగు:- మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.నంద్యాల ఆర్డీవో విశ్వనాథం దంపతులు,డీపీవో షేక్ జమీవుల్లా,మరియు గుంతకల్లు రైల్వే డి ఆర్ ఎం సి ఎస్ గుప్తా, సీనియర్ డి ఎస్ టి బి.చంద్రశేఖర్,సీనియర్ డివోఎం శ్రవణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.ముందుగా వీరికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.దర్శనం అనంతరం ఏఈఓ మధు,టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుబ్బారెడ్డి,నాగ మల్లయ్య స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా,వేదపండితులు వేదఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్







నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 05 . పల్లె వెలుగు ):నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఐన "ప్రజా దర్బార్ "లో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. పలు రకాల సమస్యలతో వచ్చిన వారి నుండి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మంత్రి ఫరూక్ తో పాటు మార్క్ఫెడ్ డైరెక్టర్ , అడ్వకేట్ తులసి రెడ్డి పాల్గొన్నారు.

# ఇక చాలు దిగిపో..

## ఎంపీపీ మా విశ్వాసం కోల్పోయారు అని ముక్తకంఠంతో నినదించిన ఎంపీటీసీలు..




**ఉదయగిరి ఏప్రిల్ 05 పల్లె వెలుగు:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండల సర్వసభ్య సమావేశం ఏకవాక్య తీర్మానంతో ముగిసింది. వివరాల్లోకి వెళితే 8-1-2021 నాడు జరిగిన మండల ఎంపీటీసీ ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీలు ఒక అంగీకార పత్రం తయారు చేసుకుని ప్రస్తుత ఎంపీపీగా కొనసాగుతున్న ఇనగరూరి. మోహన్ రెడ్డి రెండు సంవత్సరములు తరువాత మూడు సంవత్సరములు వనిపెంట హైమావతి తదుపరి అధ్యక్షురాలిగా కొనసాగుతారని పెద్దల సమక్షంలో ఒక అంగీకార పత్రం రాసుకున్నారు. ప్రస్తుతం ఎంపీపీ గా ఉన్న మోహన్ రెడ్డి గత ప్రమాణాలకు భిన్నంగా నాలుగు సంవత్సరములు కావస్తున్నను రాజీనామా చేయకుండా సదరు సభ్యుల అడిగినను సమాధాన్ని దాటవేస్తూ కాలం వెలిబుచ్చారు. ఎంపీపీ తీరుతో విసుకు చెందిన ఎంపీటీసీలు గత రెండు సంవత్సరముల నుండి అతనికి సహకరించకుండా తను తీసుకునే ప్రతి నిర?యానికి వ్యతిరేకంగా ఉంటూ వచ్చారు. 5-4- 2025 తేదీన జరిగిన మండల సర్వసభ్య సమావేశం లో ఎంపీపీ తీసుకున్న ఏ నిర?యానికి మా ఆమోదం లేదని ఎంపీపీ సభ్యుల విశ్వాసం కోల్పోయారని మేము ప్రస్తుత తమ హాజరు అజెండాలో పేర్కొన్న తీర్మానాలకు మాత్రమే మా ఆమోదం ఉంటుంది తప్ప మరే ఇతర అంశములకు మా ఆమోదం ఉండదని ఒకవేళ ఎంపీపీ తను ప్రవేశపెట్టబోవు పనులకు మెజారిటీ సభ్యులు ఆమోదం ఉంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పునరెటించారు. సదరు ఎంపీటీసీల నిర?యాన్ని సంతకాల రూపంలో ఎంపీడీవో వారికి సమర్పించారు.. సభలో ఎంపీటీసీల ఆమోదం పొందిన పలు అంశాలు. 1. మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 50 సీసీ రోడ్లు 2.49 కోట్లతో చేపట్టుటకు అన్ని గ్రామపంచాయతీలలో 23 -8-2024 నాడు జరిగిన గ్రామసభల ఆమోదం 2. వింజమూరు మండల పంచాయతీలలో 23-8-2024 జరిగిన గ్రామసభల ద్వారా ఆమోదం పొందిన పనులకు 37 క్యాటిల్ షేడ్ పనులకు 85 లక్షల రూపాయల మంజూరు మరియు ఇతర పనులు చేపట్టుటకు సభ్యులు ఆమోదం 3. 2025 -2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 3.31 కోట్ల రూపాయలతో రూపొందించబడిన వార్షిక లేబర్ మెటీరియల్ బడ్జెట్ కు సంబంధించి మండల పరిషత్ ఆమోదం కొరకు అనుమతి మాత్రమే అని ఎంపీటీసీలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ ఇనగనురీ. మోహన్ రెడ్డి, జడ్పీటీసీ గణపం. బాలకృషా?రెడ్డి మరియు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## దేశానికి ఎనలేని సేవలు చేసిన మహెూన్నత వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్

### తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 5 పల్లె వెలుగు** భారతదేశానికి ఎనలేని సేవలు అందించిన మహెూన్నత వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య కొనియాడారు. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను తుడా కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడే కాకుండా దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు అన్నారు. పిన్న వయసులోనే మంత్రిగా , రక్షణ మంత్రిగా, ఉప ప్రధానిగా కూడా ఆయన దేశానికి చేసిన సేవలు, సంస్కరణలు గొప్పవి అన్నారు. ఆయన బాటలో నేటి తరం పయనించాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకల్లో ఇంచార్జి సెక్రెటరీ కృషా? రెడ్డి, పి.ఓ. దేవికుమారి, ఈ.ఈ. రవీంద్ర, ఉద్యానవన శాఖాధికారి మాలతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం పర్యటన విజయవంతం చేద్దాం: జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**అగిరిపల్లి, చీఫ్ బ్యూరో ఏప్రిల్, 5 పల్లె వెలుగు :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గంలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటన ఏర్పాట్లను శనివారం ఆగిరిపల్లిలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించారు. అగిరిపల్లి శివారు వడ్లమానులో హెలిప్యాడు, బహిరంగ సభకు సంబంధించి అధికారులు ప్రతిపాదించిన ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించారు. హెలిప్యాడ్ కు ప్రతిపాదించిన స్థలంలో హెలికాప్టర్ లాండింగ్ అయ్యేందుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని, పరిసర ప్రదేశాలలో పటిష్టమైన భద్రతా ఉండేలా స్థలాన్ని గుర్తించాలన్నారు. హెలీప్యాడ్ నుండి బహిరంగ సభకు తక్కువ దూరం ఉండేలా చూడాలన్నారు. బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల సంఖ్య ననుసరించి అంత సామర్థ్యం కలిగిన ప్రదేశాన్ని గుర్తించాలన్నారు. వేసవి దృష్ట్యా బహిరంగ ప్రదేశంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని, హాజరయ్యే ప్రజల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. హెలీప్యాడ్ , బహిరంగ సభ నిర్వహించనున్న ప్రదేశాలు భద్రతా పరంగా అనువైన ప్రదేశాలను గుర్తించాలన్నారు. కలెక్టర్ వెంట నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, తహసీల్దార్ పి .ఎన్ .వి. ప్రసాద్, ఎంపిడిఓ బి. ఆనందరావు, అగిరిపల్లి సర్పంచ్ చౌటపల్లి లక్ష్మి, వడ్లమాను సర్పంచ్ జలసూత్రం లక్ష్మి, కుమారి, స్థానిక నాయకులు నెరుసు సతీష్, మాధల సత్యకుమార్, చిట్నేని శివరామకృష?, ప్రజాప్రతినిధులు, , ప్రభృతులు పాల్గొన్నరు



## వార్డు ప్లానింగ్ సెక్రటరీలకు ప్రమోషన్స్ కల్పించండి.

### డి.టి.సి.పి.ని కోరిన సెక్రటరీలు




**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 5 పల్లె వెలుగు** వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేజేషన్ సెక్రటరీలకు సీనియారిటీ లిస్ట్ రూపొందించి ఉద్యోగోన్నతి కల్పించాలని టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఆర్. జే.విద్యుల్లత, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు ను రాష్ట్ర వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ సెక్రటరీల అసోసియేషన్ నాయకులు కోరారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డిటిసిపి ని రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పూర?చంద్ర సాయి, కో ఆర్డినేటర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కలసి వినతిపత్రం అందించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సీనియారిటీ లిస్ట్ సిద్ధం చేసి ఉద్యోగోన్నతులు కల్పించాలని, ట్రేసర్ పే స్కేల్ వర్తింపజేయాలని, తమను సాంకేతిక బాధ్యతలకు పరిమితం చేయాలని, రేషనలైజేషన్ ప్రక్రియపై ఉద్యోగుల్లో ఉన్న అపోహలను నివృతి చేసి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. ఈ విషయాల పట్ల సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. వినతి పత్రం అందించిన వారిలో కార్పొరేషన్ అధ్యక్షులు చల్లా గణేష్ కుమార్, లక్ష్మి ప్రియ, వెంకటేశ్వర్లు, ప్రేమచంద్, గోపీకృష?, కవిత, యుగంధర్, అనిల్, హైదర్ అలీ తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు బిఎస్ఎన్ఎల్ 4జి నెట్ వర్క్ 6 టవర్లు మంజూరు




**పాములపాడు పాములపాడు మార్చి 5పల్లె వెలుగు)** గ్రామీణ ప్రాంతాలకు సెల్ టవర్ సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు 4 జి నెట్ వర్క్ బి ఎస్ ఎన్ ఎల్ కొత్త 6 టవర్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మంజూరు చేయించారు. శనివారం నందికొట్కూరులోని, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ టెలికామ్ సంస్థ బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ.రమేష్, మాజీ జడ్ పి టీ సి నాగేశ్వరావు లు నంద్యాల ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక కృషితో 6 బి ఎస్ ఎన్ ఎల్ 4జి టవర్లు మంజూరు అయ్యాయని తెలిపారు.

ఈ సందర్బంగా ప్రభుత్వ టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ కె.రమేష్, మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సహకారంతో ఆత్మకూరు డివిజన్ పరిధిలో 6 బిఎస్ఎన్ఎల్ 4 జి టవర్లు మంజూరు అయినట్లు వివరించారు. నందికొట్కూరు, ఆత్మకూరు నియోజకవర్గాలలో ఎన్నికల సమయంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలు సరైన నెట్వర్క్ టవర్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారని, నేను ఎంపీగా గెలిచిన వెంటనే మీ సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తానని ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇవ్వడం, వాటిని మంజూరు కూడా చేయించడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మా ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరికి మా గ్రామాల ప్రజల తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నామని ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ కురువ.రమేష్, మాజీ జెడ్పిటిసి నాగేశ్వరావు లు చెప్పారు. బి ఎస్ ఎన్ ఎల్ 4జి నెట్ వర్క్- 6 టవర్లు గ్రామీణ ప్రాంతాలకు మంజూరు కావడం ఆనందంగా ఉందన్నారు. మిడుతూరు మండలంలోని, దేవనూరు గ్రామంలో- 1 , రోళ్ళపాడు గ్రామంలో- 1, జలకనూరు గ్రామంలో- 1, కొత్తపల్లి మండలంలోని, ఎర్రమఠం గ్రామంలో-1, అదేవిధంగా ఆత్మకూరు పట్టణంలో- 2 టవర్లు మంజూరు అయ్యాయని వారు వివరించారు. ఈ టవర్ల నిర్మాణం 6, 7 నెలలలో పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని అనుమతులు ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరి చేయించారన్నారు.

## ఆదర్శ నాయకుడు బాబు జగజ్జీవన్ రామ్ - మేయర్ డాక్టర్ శిరీష

## మహెూన్నత నాయకుడ్ని స్మరించుకోవడం అదృష్టం - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 5పల్లె వెలుగు**నేటి యువతకు ఆదర్శ నేత బాబు జగజ్జీవన్ రామ్ అని, ఆయన సేవలు మరువలేనివి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష?, కార్పొరేటర్లు శైలజ, అనిత, కుమారి, రేవతి, కల్పన తదితరులు పాల్గొని పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందరరేగా మేయర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి సాధించిన గొప్ప నాయకుడు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరూ ఆయన నీతి, నియమాలను పాటిస్తూ రావాలని, ప్రజలకు సేవ చేయాలని అన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ గొప్ప మానవతావాది, పేదల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి జగజ్జీవన్ రామ్ అన్నారు. గొప్ప మానవతావాది అయిన ఆయన ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి దేశ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకల్లో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జివన్ రామ్ 118వ జయంతి వేడుకలు..



**పల్లె వెలుగు గడివేముల** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల ఎంపీడీవో వాసుదేవ గుప్తా గారి ఆదేశాల మేరకు స్థానిక కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమతావాది మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జివన్ రామ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు,పరిపాలన అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాబు జగజ్జివన్ రాం గారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్వాభిమానానికి, కార్యదీక్షకు,పోరాటపటిమకు, సంస్కర్త హృదయానికి,గొప్ప నాయకత్వానికి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ప్రతీక. ప్రత్యేకంగా కుల రాజకీయ వివక్షలపై బాబూజీ తిరుగుబాటు బావుటా.అగ్రశ్రేణి నాయకులకు సైతం సూర్తేనిచ్చే ఆదర్శ వ్యక్తిత్వం బాబూ జగ్జీవన్ రామ్ గారిదని ఆయన తెలిపారు.

## బడుగుల పెన్నిధి బాబూ జగ్జీవన్‌రామ్

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు పల్లె వెలుగు......** ఒకవైపు దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే మరో వైపు సామాజిక సమానత్వం కోసం అలుపెరగని సమరం సాగించిన యోధుడు బాబూ జగ్జీవన్రామ్ అని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో ఆ మహనీయుడి జయంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. దేశానికి ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని, అణగారిన వర్గాల పెన్నిధి, సమతావాది, పరిపాలనాదక్షుడు, స్వాభిమానానికి, కార్యదీక్షకు పోరాటపటిమకు సంస్కర్తగా జగ్జీవన్‌రామ్ ప్రతీకగా నిలిచారని అన్నారు. గాంధీజీ చేపట్టిన సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్లారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడని ఆయనను కొనియాడారు. సుదీరికాలం పాటు పార్లమెంట్ సభ్యుడిగా, క్యాబినెట్ మంత్రిగా ప్రపంచ రికార్డు సాధించారన్నారు. కాగా అంతకన్నా ముందు స్థానిక శరీన్ నగర్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కమిషనర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు రెండో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా, ప్రజా సంఘాల ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఎంఈ శేషసాయి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు రామక్రిష?, వాజిద్, సిబ్బంది జి.ఎం. శ్రీకాంత్, రాజు, వినోద్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై హెడ్ ఆఫీస్ లో విచారణ కు హాజరుకావలి

**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్5 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై వల్ల ట్రాక్టర్ డ్రైవర్ రవీంద్ర ఆత్మహత్యాయత్నం చేసుకొని ప్రొద్దుటూరు లో ఒకప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స . పొందుతున్నారు డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై వేధిస్తున్నాడని ట్రాక్టర్ డ్రైవర్ రవీంద్ర ఆవేదన చెందుతూ హాస్పిటల్ నుండి వీడియో విడుదల చేశారు. ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై తమ ఇసుక ట్రాక్టర్ పట్టుకున్నాడని, ఇసుక ట్రాక్టర్ ను విడిచి పెట్టడానికి రూరల్ ఎస్సై 20,వేలు లంచం డిమాండ్ చేసినట్లు డ్రైవర్ రవీంద్ర ఆరోపించ్చారు. ట్రాక్టర్ డ్రైవర్ రవీంద్ర రూరల్ ఎస్సై ట్రాక్టర్ ను విడిచి పెట్టక పోవడం తో మనస్థపానికి గురై ఆత్మహత్యా ప్రయత్నం చేసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై హరి ప్రసాద్ ను పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో విచారణకు హాజరు కావాలని తెలిపినట్లు పోలీస్ ఉన్నత అధికారులు తెలిపారు. ఇందులో ట్రాక్టర్ డ్రైవర్ రవీంద్ర భార్య సోషల్ ఒక వాయిస్ రిలీజ్ చేశారు ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై లంచం డిమాండ్ చేయలేదని ఆమె వీడియోలో చెప్పుకొచ్చారు ఇందులో ఏది నిజం ఏది అబద్ధం ఎవరిని నమ్మాలి?

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం-ఎస్సై-:



**పాములపాడు ఏప్రిల్ 5 పల్లె వెలుగు:-** కర్నూలు రేంజ్ డీఐజీ ఆదేశాల మేరకు మరియు నంద్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) సూచనలతో పాములపాడు పోలీస్ స్టేషన్ ఎస్సై- కే.సురేష్ బాబు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా ఎస్సై- కే.సురేష్ బాబు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించుటకుగాను ఈ దినము పాములపాడు బస్టాండ్ సెంటర్ నందు స్థానిక ఆటో డ్రైవర్లతోను, స్థానిక ప్రజలతోను హెల్మెట్ యొక్క ప్రాధాన్యత, హెల్మెట్ ధరించనిచో జరిగే ప్రమాదములు మరియు ఆటోలలో ప్యాసెంజర్స్ ను ఓవర్ లోడ్ గా ఎక్కించుకొనుట వలన కలుగు ప్రమాదములు, డ్రైవింగ్ లైసెన్స్, వాహనము యొక్క ఆర్ సి మరియు ఇన్సూరెన్స్ యొక్క ప్రాధాన్యత మరియు డయల్ యువర్ 100 కాల్ యొక్క ప్రాధాన్యత గురించి,తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ జె.యాగంటి, పోలీసు సిబ్బంది, డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు, సమసమాజ స్థాపనకు కృషి చేద్దాం



## జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

కర్నూలు, పల్లె వెలుగు...డాక్టర్ బాబు జగ్జివన్‌రామ్ ఆశయ సాధనకు, సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తెలిపారు. శనివారం నగరంలోని 5 రోడ్డు జంక్షన్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, ఎస్సీ , ఎస్టీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేదిక వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఎస్సీ , ఎస్టీ సంఘాల నాయకులతో కలిసి జాయింట్ కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే, కోడుమూరు ఎమ్మెల్యే లు కేక్ కట్ చేశారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతిని పురస్కరించుకుని మనమందరం ఈరోజు నివాళు లర్పించామన్నారు... బాబు జగ్జీవన్ రామ్ గారు ఒక మహా నాయకుడు అని, స్వాతంత్ర సమరయోధుడు అని అన్నారు... ఆయన బీహార్ రాష్ట్రంలో అతి సాధారణ కుటుంబంలో జన్మించారని, పేదరికంలో కూడా ఉన్నత విద్యని అభ్యసించారన్నారు. నేటి విద్యార్థులు అందరూ కూడా బాబు జగ్జీవన్ రామ్ గారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. పేదరికం అనేది మనిషి వృద్ధిలోకి రావడానికి అడ్డంకి కాదు అని ఆయన మనందరికీ కూడా నిరూపించారన్నారు... వారు పేదరికానీ అధిగమించి బనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో నుండి పట్టభద్రులు అయ్యారన్నారు.. అలాగే విద్యార్థి దశలోనే ఆయన సంఘంలో సమాజంలో ఉన్న అసమానతలు గ్రహించి, వాటికి ఎదురుగా ఆయన పోరాడటం అనేది సూర్తిదాయకం అన్నారు....మన కళ్ళ ముందర ఒక అన్యాయం జరుగుతుందంటే మౌనంగా ఉండకూడదు అనేది ఆయనకి ఎవరూ చెప్పలేదనీ, స్వతహాగా ఆయనకు వచ్చిన లక్షణమని, ఆ లక్షణం వల్లే ఆయన ఒక మహా నాయకుడుగా ఎదగలిగారన్నారు... విద్యార్థి దశలోనే రెండు కుండల సిస్టంను వ్యతిరేకించి అందరూ ఒకటే సమాజంలో అసమానతలు అనేది ఉండకూడదని ఆయన గట్టిగా నమ్మారన్నారు..జీవితాంతం కూడా ఆయన సిద్ధాంతాల్ని అందరికీ అర్థమయ్యే విధంగా ఆయన జీవితాన్ని నడిపారన్నారు.. అందుకే ఆయన జీవితమే ఒక సందేశమని, మై లైఫ్ ఈజ్ మై మెసేజ్ అని మహాత్మా గాంధీ అన్నట్టు ఆయన వేరేగా ఏమి సందేశం ఇవ్వక్కర్లేదు, ఆయన జీవితమే ఒక సందేశంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడిస్తే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు... అసమానతలు అనేవి ఏవీ కూడా రానున్న కాలంలో ఉండకుండా ఒక మంచి సమాజాన్ని మన సాధించుకోగలుగుతామన్నారు...ఆయన అతి చిన్న వయసులోనే పార్లమెంటేరియన్ అయ్యారన్నారు.. తర్వాత సుదీరకాలం మినిస్ట్రీగా చేశారన్నారు.. ఉప ప్రధానిగా చేశారన్నారు.. దేశ రాజకీయాల్లో ఆయనకి ఒక చెదరని ముద్ర వేసుకున్నారన్నారు... అలాగే స్వాతంత్ర సమరయోధులుగా కూడా ఆయన చరిత్రలో నిలిచిపోయారన్నారు...రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన జీవిత చరిత్ర అందరికీ తెలియాలి ముఖ్యంగా విద్యార్థులకు తెలియాలన్న ఉద్దేశంతో మెమో ఇచ్చారన్నారు.. అందులో స్కూల్స్, హాస్టల్లో విద్యార్థులందరూ కూడా ఆయన జీవిత చరిత్రను తెలుసుకోవాలనేది ఒక సూచనగా మనకందరికీ ఇవ్వడం జరిగిందన్నారు.. కాబట్టి ఈ సంవత్సరం బీ క్యాంప్ లో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో కూడా ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి అలాగే మిగిలిన హాస్టల్, స్కూల్స్ లో కూడా ఆయన జీవిత చరిత్రని ఒక పాఠంగా చెప్పాలి దాన్నుంచి సూర్తి పొంది రానున్న జనరేషన్స్ ఆయన అడుగుజాడల్లో నడిచి ఇంకా దేశం మరింత ముందుకు వెళ్లాలి అనేది ఒక సంకల్పంగా స్టేట్ గవర్నమెంట్ కూడా అన్ని స్కూల్స్ కాలేజెస్లో ఆయన జీవిత చరిత్ర అని అలాగే ఆయన జయంతిని కూడా నిర్వహించుకోవాలని సూచించడం జరిగిందన్నారు..పాణ్యం ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీ.బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, గొప్ప రాజకీయ వ్యక్తి అణగారిన వర్గాల వారికి సూర్తి దాత నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ మంచి విద్యావంతుడై దేశానికి ఎంతో సేవ చేశాడన్నారు. అంతేకాకుండా ఆయన ఒక వర్గానికి ఒక కులానికి కాకుండా దేశ సంపదకి తోడ్పడిన వారని వారిని సూర్తిగా తీసుకోవాలన్నారు. బీహార్ రాష్ట్రంలో నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ కూడా అస్పృశ్యత నివారణ పై అతడు చేసిన ప్రసంగానికి ముగ్ధుడై ఆయనను మదన్ మోహన్ మాలవ్య గారు బనారస్ యూనివర్సిటీకి తీసుకొని వెళ్లి విద్యను అభ్యసించేలా చేయడం జరిగిందన్నారు.. విద్య ఉండడం వల్లనే ఆయన ఉన్నత స్థాయికి ఎదిగి మనకు సూర్తిదాయకంగా ఉండగలిగాడన్నారు.. అటువంటి మహానుభావుని అడుగు జాడల్లో మనం నడవవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన మన దేశ ఉప ప్రధానిగా నే కాకుండా ఎన్నో శాఖలలో కేంద్ర మంత్రి గా కూడా బాధ్యతలు నిర్వహించాలన్నారు.. అంతే కాకుండా 40 సంవత్సరాలు ఓటమి ఎరగని నాయకుడిగా ఉన్నారన్నారు.. ఒకప్పుడు ఆహార సంక్షోభం వచ్చిన సమయంలో ఆయనకు అదనపు



శాఖను అప్పగించిన కూడా దానిని కూడా తీసుకొని సమర్థవంతంగా నిర్వర్తించాడన్నారు. కార్మికుల కొరకు ఎన్నో చట్టాలను తీసుకొని వచ్చిన మహనీయుడు అన్నారు.. ఇండో పాక్ యుద్ధం ఏర్పడినప్పుడు రక్షణ శాఖ మంత్రిగా ఉండి ఎంతో దక్షణగా వ్యవహరించాడన్నారు. వారి కుమార్తె మీరా కుమారి కూడ లోకసభ స్పీకర్ గా ఉండి ఎంతో ప్రతిభ గా నడిపించిన ఘనత కూడా ఆ కుటుంబానికే దక్కుతుందన్నారు...

మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అందరికీ అన్ని ఫలాలు అందాలనే ఉద్దేశంతోనే ఎన్నో కార్యక్రమాలు చేస్తుందన్నారు. రాబోయే కాలంలో కూడా అటువంటి మహానుభావులను సూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ శ్రీ.బాబు జగ్జీవన్ రామ్ గారు 1908 వ సంవత్సరము ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రంలోని చాంద్వాలో ఒక నిరుపేద కుటుంబంలో వసంతీదేవి, శోభి రామ్ దంపతులకు జన్మించాడని అన్నారు, దళితులను అంటరాని వారిగా చూస్తున్నారని అలా కాకుండా అందరితో సమానంగా చూడాలని పోరాడిన దళిత ముద్దుబిడ్డ అన్నారు.1937 వ సంవత్సరంలో చిన్న వయసులోనే బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని అన్నారు.1946 లో కార్మిక శాఖ మంత్రి గా కూడా పనిచేశారన్నారు.. దళిత సంఘాలలో దళితుల కొరకు పోరాడిన డా.బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, ఇలాంటి వారిలో శ్రీ.బాబు జగ్జీవన్ రామ్ కూడ ఒకరు అని అన్నారు. వీరు పార్లమెంటు సభ్యులుగా దాదాపు 50 సంవత్సరాలు కొనసాగారన్నారు. ఇందులో 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా ఉన్నారు, దేశ ఉప ప్రధానిగా కూడా ఉన్నారని శాసనసభ్యులు ఆయనను కొనియాడారన్నారు.. కార్యక్రమంలో మాజీ మంత్రి మారెప్ప, మాజీ ఎంఎల్సి సుధాకర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, సాంఘిక సంక్షేమ అధికారి రంగ లక్ష్మీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# జిల్లాలో ఆరు లక్షల టన్నులు ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయడం జరిగినది

### రైతులకు నచ్చిన మిల్లులకు ధాన్యం విక్రయించుకునే విధంగా వెసులుబాటు

## జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 5 పల్లె వెలుగు శనివారం భీమవరం మండలం తుందూరు గ్రామం రైతు సేవా కేంద్రం వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, పులపర్తి రామాంజనేయులు, ధాన్యం కొనుగోలు కేంద్రం, ధాన్యం లోడు వాహనమును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రబీ సాగులో జిల్లాలో 348 ధాన్యం కొనుగోలు ద్వారా ఆరు లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. ఏప్రిల్ మొదటి వారం నుండి ధాన్యం కొనుగోలు కేంద్రంలు ప్రారంభించి ఆర్ ఎస్ కే ల ద్వారా సేకరించడం జరుగుతుందని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని వారికి నచ్చిన మిల్లులకు విక్రయించుకునే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని అన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా వాట్సాప్ విధానమును అనుసరించి రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యమును అమ్ముకునే సదుపాయమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 80 శాతం గింజ గట్టిపడిన తరువాత కోత కోసి రెండు రోజులు పాటు ఆరబెట్టి 17 శాతం తేమ ఉండేలా చూసుకుని రైతు సేవ కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. మరి ఎక్కువ శాతం ఆరబెట్టిన ధాన్యం ముక్క అయ్యి దిగుబడి తగ్గుతుందని రైతులు గమనించాలి అన్నారు. రైతులందరూ ట్రక్ షిటు జనరేట్ చేసిన తరువాత ఈ కె వై ఎస్ వై యస్ వేలిముద్ర తప్పనిసరి వేయాలని అప్పుడు రైతు ఖాతాలో డబ్బులు త్వరగా పడతాయని అన్నారు. మిల్లు నుండి వచ్చే గోనే సంచులును వెంటనే పరిశీలించి డామేజ్ ఉన్న సంచులను తిరిగి మిల్లులకు పంపే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ రైతులు అభివృద్ధి ధ్యేయముగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతు ప్రతి అవసరాన్ని ముందుగా తెలుసుకుని తీర్చేందుకు అధికారులందరూ పనిచేయాలన్నారు. రైతు పండించిన పంటకు ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకు అమ్ముకుని లాభసాటి పొందాలి అన్నారు. మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. పంట పొలాలు మునక బారిన పడకుండా డ్రైనులు, కాలువలు ప్రక్షాళన చేయటం జరుగుతుందని రైతులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్స్ సప్లయ్ మేనేజరు టి. శివరాం ప్రసాద్, డీఎస్ఓ ఎన్ సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, సహాయ సంచాలకులు చింత శ్రీనివాస్, ఎంఏవో ఎం శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు సతీష్, గ్రామ సర్పంచి ఎంపీటీసీ, ఆర్ ఎస్ కె సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ..

## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



కర్నూలు పల్లె వెలుగు.... ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు సంయుక్తంగా ఆదేశాలు జారీ చేశారు.వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకునేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ వంటి తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ( మార్చి 30 నుండి ఏప్రిల్ 4 వరకు) గత వారంలో కర్నూలు జిల్లా పోలీసులు తీసుకున్న చర్యలను జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాల కేసులు 12 నమోదు కాగా, 5 మంది మృతి చెందారని, 12 మంది గాయపడినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 136 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, కోర్టుకి హాజరు పరిచామన్నారు.

# డ్రోన్ కెమెరాలతో నిఘా...



పల్లె వెలుగు వెలుగోడు : ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి సూచనల మేరకు వెలుగోడు శివారులలో నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం పకడ్బంతి చర్యలు చేపట్టింది శివారు ప్రాంతాల్లో చౌట్ట వ్యతిరేక సాంఘిక కార్యకలాపాలు బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం పేకాట వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగించారు వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

# మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ జగ్జీవన్ రామ్ గారి ఆశయాలు అందరికీ ఆదర్శం.







## జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

## పంచె కొద్ది పెరిగేది చదువు మాత్రమే.

## పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత

కర్నూలు, పల్లె వెలుగు...మహనీయుల త్యాగాలను గుర్తించుకొని వారి అడుగుజాడల్లో నడవాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య విద్యార్థులను కోరారు..శనివారం నగరంలోని బి - క్యాంప్ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహ సముదాయంలో దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ జగ్జీవన్ రామ్ 118 వ జన్మదిన వేడుకలను నిర్వహించారు... ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ ఒక విద్యా వేత్త ,సంఘసంస్కర్త , రాజకీయవేత్త , సామాజిక స్పృహ కలిగిన నాయకుడు అన్నారు.. మన మధ్య ఆయన లేకపోయినా కూడా ఆయన సూర్తి మనందరినీ ముందుకు నడిపిస్తుందన్నారు. అందువలన మన రాష్ట్ర ప్రభుత్వం ఒక ఆదేశం ఇచ్చి ఆయన జయంతిని స్కూల్, కాలేజ్ , హాస్టల్ లో జరుపుకోవాలి ఆయన చరిత్రని ఒకసారి పునరావృతం చేసుకొని విద్యార్థులు అభివృద్ధి చెందాలని ఆదేశించిందన్నారు. అందువలన ఈ కార్యక్రమం ఈరోజు హాస్టల్లో జరుపుకోవడానికి వేదిక అయింది అన్నారు. ఆయన ఎప్పుడూ కూడా సామాజిక స్పృహ కలిగి ఉండేవారన్నారు. ఆయన ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వచ్చిందినీ, అయినప్పటికీ ఆయన అన్నిటిని దీటుగా ఎదుర్కొని బనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి పట్టభద్రులు అయ్యారన్నారు. బీహార్ రాష్ట్రంలో అతి మారుమూల ప్రాంతంలో అతి పేద కుటుంబంలో జన్మించిన అన్నిటినీ దీటుగా ఎదుర్కొనిముందుకు వెళ్లారన్నారు. ఓటమి ఎరుగని నాయకుడు ఆయన 50 సంవత్సరాలు వివిధ పదవుల్లో దేశానికి సేవలందించారన్నారు.. వివిధ శాఖల్లో సుదీరంగా ఆయన క్యాబినెట్ మినిస్టర్ గా పనిచేశారన్నారు.. ఆ మహనీయుని జన్మదినోత్సవ సందరరేగా ఈ రోజు మనందరం ఆయన జీవిత చరిత్రని స్మరించుకోవడం చాలా అవసరం అన్నారు. ఆయన జీవిత చరిత్ర ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థి ఆత్మవిశ్వాసం తో ఒక పద్ధతి ప్రకారము అభివృద్ధి చెందడానికి తమ వంతు కృషి చేస్తూ ప్రభుత్వం నుంచి కావలసిన సహాయ సహకారాలు పొంది తమ తల్లిదండ్రులకు సేవ చేస్తూ అలాగే దేశానికి సేవ చేసే భాగ్యాన్ని అందుకోవాలని జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

### పంచె కొద్ది పెరిగేది చదువు మాత్రమే...

### పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ విద్యార్థులు బాబు జగజీవన్ రామ్ జీవిత చరిత్రను తెలుసుకోవడం చాలా అవసరం అని ఆయన ఒక పేద కుటుంబంలో జన్మించడం అంటరానితనంతో ఇబ్బంది పడటం వంటి ఎన్నో సామాజిక అస్పృశ్యత సమస్యలను దృఢంగా ఎదుర్కొని కష్టపడి చదివి మదన్మోహన్ మాల్వియ గారి కృషి తో రాజకీయ నాయకుడిగా ఎదిగి ఓటమి ఎరుగని నేతగా దేశానికి సేవ చేశారన్నారు. ఆయన భారతదేశానికి ఉప ప్రధానిగా పనిచేశారు రక్షణ , రైల్వే మొదలగు శాఖలకు మంత్రి గా పనిచేసి మంచి పేరు గడి0చారని తెలియజేశారన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల చదువుల విషయంలో చాలా నిబద్ధతతో కృషి చేస్తున్నారని , వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. కావున విద్యార్థులు కష్టపడి చదువుకొని ఇతరులకు సహాయపడాలని కోరారు. పంచేకొద్దీ పెరిగేది చదువు మాత్రమేనని, చదువుకి అంతం లేదని కావున మీరందరూ మీ స్వయంకృషితో మరియు ప్రభుత్వ సహాయ సహకారాలతో బాగా చదువుకొని అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు...తొలుత జాయింట్ కలెక్టర్ , పాణ్యం ఎమ్మెల్యే కు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన, కేక్ కటింగ్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు చివరగా విద్యార్థులకు వివిధ పోటీలలో పాల్గొన్న వారికి బహుమతుల ప్రధానం అతిధుల చేతుల మీదుగా జరిగిందన్నారు.కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ రంగ లక్ష్మీదేవి, ఏపీఎస్పీ బెటాలియన్ డిఎస్పి మహబూబ్ బాషా, కర్నూలు అర్బన్ తహసిల్దార్ వెంకటలక్ష్మి , సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ లు బెన్నమ్మ ,రజనీ, మరియు విద్యాయార్థులు పాల్గొన్నారు.

# బాబు జగజీవన్ రామ్ జయంతి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 5 వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక,సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గార్ల ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో భారతదేశ రాజకీయ, సామాజిక రంగాల్లో సుస్పష్టమైన ముద్ర వేసిన గొప్ప నాయకుడు బాబు జగజీవన్ రామ్ 110వ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు వై. రుద్ర గౌడ్ అధ్యక్షత వహించగా,నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రుద్ర గౌడ్ ఈ సందరరేగా మాట్లాడుతూ “బాబు జగజీవన్ రామ్ భారతదేశానికి ఒక సమతా వేదికగా నిలిచిన నాయకుడు. నిన్నటిదాకా అణచివేయబడిన వర్గాలకు గుర్తింపు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు. అనేక కేంద్ర మంత్రి పదవులు చేపట్టి వ్యవసాయం, రక్షణ, రైల్వే, కార్మిక శాఖల్లో కీలక మార్పులు తీసుకొచ్చారు. 1971లో జరిగిన భారత్%--%పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన నాయకత్వం దేశాన్ని గర్వపడేలా చేసింది. ఆయన జీవితమంతా శ్రమజీవులకు, బహుజన వర్గాలకు గౌరవం లభించేలా, సమానత్వం స్థాపించేలా పోరాటమే. ఆయన చూపిన మార్గం మనందరికి పాఠం. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా అదే ధ్యేయంతో ముందుకెళ్తోంది.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతున్నది. “న్యాయమే మా ధ్యేయం” అన్న ఆత్మవిశ్వాసంతో పార్టీ పని చేస్తోంది.గత మా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యం, పింఛన్, రేషన్, రైతు భరోసా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా నిజమైన సామాజిక న్యాయాన్ని సాధించాము.” అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీలోని పలువురు నాయకులు బాబు జగజీవన్ రామ్ భావజాలాన్ని గుర్తు చేస్తూ, ఆయన చూపిన మార్గంలో పార్టీ నడుస్తున్నదని వివరించారు. సామాజిక న్యాయం అనేది కేవలం మాటలలో కాదు, కార్యాలలో కనిపించాలన్నది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని వారు పేర్కొన్నారు. వైయస్ఆర్ సిపి రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్.లక్ష్మీకాంత్ రెడ్డి,వైయస్ఆర్ సిపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి, వైయస్ఆర్ సిపి రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ ప్రసాద్,జిల్లా సమాచారం హక్కు చట్టం విభాగం జిల్లా అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఖాసీం బేగ్,నియోజకవర్గ చేనేత అధ్యక్షులు నీలకంఠ,నియోజకవర్గ ఐటి విభాగం అధ్యక్షులు మాచాని సోమేశ్,పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప,పట్టణ ఉపాధ్యక్షులు బజారి రెడ్డి,కోటకొండ నరసింహులు,పట్టణ ప్రధాన కార్యాదర్శులు గడ్డం అంజి,కరే రాము,పట్టణ కార్యదర్శులు గురువయ్య మాభాష,రఘువీర,పట్టణ సహాయ కార్యదర్శులు అల్తాఫ్,సోమేశ్,చంద్ర,దొరబాబు,బంటుపల్లి ప్రభాకర్, కౌన్సిలర్లు/ఇంచార్జులు డిష్ కేశవరెడ్డి,వెంకటాపురం బజారి,పాల శ్రీనివాస్ రెడ్డి,పామయ్య,సయ్యద్ ఫయాజ్,వడ్డే వీరేష్,నాగేంద్ర,నాయకులు లతరెడ్డి, ఆర్.యస్.భాష,ప్రభాకర్,రాజశేఖర్, గొనెగండ్ల నాయకులు కాసి రెడ్డి,దొరబాబు,రంగన్న నాయుడు ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంఘటితంగా కార్యక్రమాన్ని నిర్వహించారు



# బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరాయంగా పోరాడిన మహోన్నత వ్యక్తి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో : ఏప్రిల్ 5, పల్లె వెలుగు** బడుగు బలహీన వర్గాల సంక్షేమం, కార్మికుల అభ్యున్నతి కొరకు అహర్నిశలు కృషి చేసిన మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతోత్సవాలను పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్ వశిష్ట కానారేన్స్ హాల్ నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితరులు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిని వెలిగించి వేడుకలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సేవ చేస్తూనే కుల నిర్మూలన ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకులుగా బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రలో నిలిచిపోయారని కలెక్టర్ తెలిపారు. తన జీవితకాలం సామాజిక సేవలోనే నిలిచారన్నారు. రాజకీయ రంగంలోనూ ప్రవేశించిన ఆయన వివిధ పదవుల్లో సమర్థంగా పని చేశారన్నారు. ప్రధానంగా కుల నిర్మూలన కోసం ఉద్యమాలు నడిపారన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ప్రవేశపెట్టి శాశ్వతంగా ఆహార సమస్యకు పరిష్కారం చూపారన్నారు. కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. వారి సూార్తితో ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నారు. ప్రజలు తమ పిల్లలను ఉన్నత విద్యను చదివించాలని, అప్పుడే అటువంటి మహాత్ముల ఆశయానికి సార్థకత చేకూరుతుందన్నారు. 6,7,8 తరగతులలో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని, చదువు లేకుండా ఏ కార్యక్రమాన్ని ముందుకు నడపలేరని, అన్నింటికి చదివే ప్రధానమని ప్రతి ఒక్కరోజు చదువుకునేలా అందరూ బాధ్యత వహించాలన్నారు. కేంద్ర మంత్రి గా పని చేసిన సమయం లో అట్టడుగు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడని, వారిని సూార్తిగా తీసుకొని మనం భావితరాలకు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ చాలా గొప్ప వ్యక్తిని, భారతదేశ చరిత్రలో లేనివిధంగా సుమారు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రులు గాను , ఉపప్రధాని మంత్రిగా పనిచేయడం ఎంతో గర్వకారణం అన్నారు. వివిధ శాఖలను అలంకరించి ఆ శాఖలలో వినూత్న మార్పులు తీసుకొచ్చి తనదైన ముద్రను వేశారన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరాయంగా పోరాడిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సమానత్వంతో ఉండాలనే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాలతో పాటు స్త్రీలకు కూడా విద్య విషయంలో అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ని సూార్తి గా తీసుకొని ప్రతి కుటుంబంలోని పిల్లలను బాగాచదివించుకోవలన్నారు. స్టేట్స్ మెన్ దినపత్రిక చదవడానికి ప్రతిరోజు మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లి ఆ దినపత్రికను చదివి వచ్చేవారన్నారు. ప్రసిద్ధిగాంచిన నవలను



చదవడానికి బెంగాలీని నేర్చుకున్నారంటేనే వారు ఎంత గొప్ప పఠనాశక్తి కలిగిన వారో అర్థం అవుతుందన్నారు.

ఈ సమావేశములో డివిఎంసి సభ్యులు చకటమిల్లి మంగరాజు, పొన్నమండ బాలక ృష?, తెన్నేటి జగ్జీవన్, బంగారు కరుణ రాజు, తాడికొండ జయకృష?, సత్య సుధామ సభ్యులు, న్యాయవాది విజయ రాజు మరియు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు మాట్లాడుతూ ఏప్రిల్ నెలను సామాజిక మాసంగా భావిస్తామని ఈ నెలలోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన సంఘసంస్కర్తలు, మహనీయులు బాబు జగజ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి గొప్ప వ్యక్తులు జన్మించారన్నారు. బాబు జగజీవన్ రామ్ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ఈ సందరరేగా కోరారు. అలాగే భీమవరంలో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని విన్నవించారు. ఈ కార్యక్రంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిక అధికారి బి.వి.ఎస్.బి రామాంజనేయరాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, తణుకు మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, ఏఎస్ డబ్ల్యూ ఓ సిహెచ్.భానుమతి, సూపరింటెండెంట్ ఎస్.ఎన్.వి.సత్యనారాయణ, వసతి గృహ సంక్షేమ అధికారులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు బాబూజీ

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

### ఘనంగా డా. జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

### ఆకట్టుకున్న డా. జగ్జీవన్ రామ్ ఫోటో ఎగ్జిబిషన్

**వైఎస్ఆర్ జిల్లా చీఫ్ బ్యూరో , ఏప్రిల్ 5 : పల్లె వెలుగు** సామాజిక వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ అని.. ఆయనకు దేశం యావత్తు నీరాజనాలు అర్పిస్తోందని.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కొనియాడారు. శనివారం కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.ఎస్ హాలులో.. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డా. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ అనితా దీప్తి,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం, వివక్షతను నిర్మూలించడంలో ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని భారత ప్రభుత్వం “సమతా దివస్” గా పరిగణించడం జరిగిందన్నారు.సమతా దివస్ అంటే సమానత్వం అని అన్నారు. చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి సుదీరకాలం పాటు పార్లమెంట్లో వివిధ మంత్రిత్వ శాఖలో సేవలందించారన్నారు. జాతీయ భద్రత, ఆహార భద్రత నెలకొల్పడంలో ఆయన పాత్ర వెలకట్టలేని దన్నారు.పట్టుదల, ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం.. డా. బాబు జగ్జీవన్ రామ్ అని అభివరి?ంచారు. విలువలతో కూడిన ఆయన జీవితం మన అందరికీ ఆదర్శనీయమని.. ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని కోరారు. స్వాతంత్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయ సూార్తితో.. జిల్లాలో సుస్థిర అభివృద్ధి కోసం.. అధికారులు పాటుపడాలని సూచించారు.విద్యార్థులు డా.బాబు జగ్జీవన్ రామ్ సూార్తిదాయకంగా తీసుకొని ఆయన ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలన్నారు. జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చి వివిధ మంత్రిత్వ శాఖల్లో సుదీర కాలం సేవలందించి యావత్ భారతావనికే ఆదర్శప్రాయంగా డా. బాబూ జగ్జీవన్ రామ్ నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ గొప్ప ఆలోచనలతో కష్టపడి ముందుకెళితేనే.. ఉన్నత స్థానంలోకి అడుగిడతామని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. భారత ఉపప్రధాని స్థాయికి ఎదిగారంటే.. ఆయన అకుంఠిత దీక్ష, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనం అని చెప్పవచ్చన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగించుకుని విద్యార్థులు అభివృద్ధి పథంలో నడవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం.. జిల్లా కలెక్టర్,అధికారులు,వివిధ సంఘాల నేతలతో కలసి డా.బాబూ



జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు దళిత సంఘాల నేతలు.. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం జనార్దన,పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా,ఎస్సీ ఎస్టీ హ్యూమన్ రైట్స్ వెలేారే ఫోరం అధ్యక్షులు జేవి రమణ, జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున, లోక్ జనశక్తి పార్టీ ప్రతాపరెడ్డి, మహాజన పార్టీ అధ్యక్షుడు సంగటి మనోహర్, దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె రామాంజులు, దళిత మిత్ర సంఘం సభ్యులు స్వామినాథన్ రిపబ్లిక్ పార్టీ అధ్యక్షులు వై రమేష్, బాబు జగ్జీవన్ సమతా పార్టీ అధ్యక్షుడు డి.జయచంద్ర,సాంఘిక సంక్షేమ శాఖా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాటి నెత్తుటి మరకలు ఆరిపోక ముందే నెత్తుటి మడుగులో వైసీపీ నేత



### ఉల్లిక్కి పడ్డ గోవిందపల్లె గ్రామం.

### వైసిపి నేతపై మారణ ఆయుధాలతో దాడి.

**శిరివెళ్ల : పల్లె వెలుగు** మండల పరిధిలోని గోవిందపల్లె గ్రామం శనివారం ఒక్క సారిగా ఉలికిపాటుకు గురైంది. గతంలో జరిగిన జంట హత్యల నెత్తుటి మరకలు ఆరకముందే మరో హత్యాయత్నం అదే ఇంటిలో చోటు చేసుకోవడం సంచలనంగా మారింది.. సమస్యాత్మకంగా మారిన గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా నిత్యం కొనసాగుతున్న పోలీస్ పికెటింగ్ గదికి కేవలం పది మీటర్ల దూరంలోనే హత్యాయత్నం సంఘటన చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. శనివారం ఉదయం 10 గంటలకు ఆంజనేయ స్వామి దర్శనార్థం గుడికి వెళ్లిన శిరివెళ్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇందూరి ప్రతాపరెడ్డి గరగేుడిలో దర్శనం పూర్తి చేసుకుని బయట గుడికి ఎదురుగా ఉన్నటువంటి వినాయక విగ్రహానికి తలవంచి దండం పెడుతున్న సమయంలో తలపై వేట కొడవలి వేటు పడిందనీ ఒక్కసారిగా కుప్పకూలి నేలకు ఒరగడంతో అక్కడ ఉన్నటువంటి స్థానికులు అర్చక కుటుంబం గట్టిగా కేకలు వేశారన్నారు. అరుపులు విని నెత్తుటి మడుగులో కొనవీపిరితో కొట్టుమిట్టాడుతున్న వైసీపీ నేత ఇందూరి ప్రతాపరెడ్డి బంధువులు ఆలయంలోకి చేరుకుని లోపు నిందితులు పరారైనారని పోలీసుల కథనం. గాయపడ్డ ఇందూరు ప్రతాపరెడ్డిని గుడిలో నుండి గ్రామపంచాయతీ లో ఉన్న పీకేటింగ్ గదికి ఎదురుగా అరుగుపై పడుకోబెట్టి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక వైద్య సేవలు అందించారు. మెరుగైన చికిత్స కోసం నంద్యాల పట్టణంలోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించి అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాన, ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ సంఘటనా స్థలానికి చేరుకొని హత్యాయత్నం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి పక్కనే ఉన్నటువంటి పోలీస్ పీకెట్ గదిలో సిసి ఫుటేజ్ ని పరిశీలించారు. ఇందూరి ప్రతాపరెడ్డి బంధువులను కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ ఆది రాజ్ సింగ్ రాణ విచారణ నిమిత్తం పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యక్ష సాక్షులు సిసి కెమెరాలు ఆధారంగా నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పి విలేకరులతో పేర్కొన్నారు. ప్రస్తుతం హత్యాయత్నానికి గురైన ప్రతాపరెడ్డి సొంత సోదరుడు బావను జంట హత్యల సంఘటనలో 2017 లో కోల్పోయారని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పార్టీ శ్రేణులు నాడు జరిగిన జంట హత్యల కేసును మరువక ముందే అదే ఇంట్లో మరో హత్యాయత్నం చోటు చేసుకోవడం సంచలనంగా మారింది.శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్, ఎస్పై పీరయ్య యాదవ్ పలువురు సిఐలు ఎస్సైలు సుమారు 100 మందికి పైగా పోలీసు సిబ్బంది గ్రామంలో బందోబస్తు నిర్వహి స్తున్నారు. గ్రామంలో నిశ్శబ్ద వాతావరణం అలుగుకున్నది. ఇందూరు ప్రతాపరెడ్డిని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం జడ్పీవై చైర్మన్ వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం సర్పంచులు మేరువ చిన్న నరసింహారెడ్డి లక్కాకుల చంద్ర,డీజీపీ గుర్రప్ప, జింకల నారాయణ పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఇందూరి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్నారు.



## బాబు జగజీవన్ రావ్ 118 వ జయంతినీ

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 5** ఆర్ జగజీవన్ రామ్ బి టి ఏ జిల్లా ఏ పి టి ఓ జిల్లా సెక్రటరీ జనరల్ భాస్కర్ మాట్లాడుతూ డా!!బాబు జగ్జీవన్ రాం (ఏప్రిల్ 5, 1908 జన్మించడం జరిగింది. – ఆయన జీవించి ఉన్నా కాలంలో ఆయన బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన మొదటి స్వాతంత్ర్య సమర యోధుడు మరియు సంఘ సంస్కర్త. బీహార్ లోని వెనుక బడిన వర్గాల నుంచి భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా కూడా వ్యవహరించారు. డా!!బాబు జగ్జీవన్ రామ్ బయోగ్రఫి పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో



అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారు. విద్యావేత్తగా,మచ్చలేని నిస్వార్థ నాయకునిగా, కరవు కోరల్లో చిక్కిన భారతావనిని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేసి భారత ఆహార గిడ్డంగుల నేర్పరిచిన భారత దార్శనీకునిగా, బ్రిటిష్ కాలం నాటి రైల్వే వ్యవస్థను ఆధునికీకరించే దిశగా అడుగులు వేసిన రైల్వేమంత్రిగా, కయ్యానికి కాలుదువ్విన శత్రువును మట్టిక రిపించి భారతదేశానికి విజయాన్ని అందించిన భారత సేనకు మంత్రిగా ధీరోదాత్తతను ప్రదర్శించి యావత్ భారత్ ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారు డా!! బాబు జగ్జీవన్ రామ్ దూరదృష్టితో దీరకాలిక ప్రణాళికారచనలో ఆయనకు సాటిరారన్న నాటి నాయకుల మాటలు అక్షర సత్యాలు. నిరంతరం చైతన్యపూరిత ప్రసంగాలను వినడం, గాంధీజీ నాయకత్వంలో జరిగిన సంపూర? స్వరాజ్య ఉద్యమాలన్ని నిశితంగా గమనించారు. భారత దేశం లో దళితులు జనజీవన స్రవంతికి దూరం కావడానికి ఇష్టపడని జగ్జీవన్‌రామ్ సమానత్వం కోసం చివరికంటా పోరాడిన ఆయన ప్రజలమధ్య, ప్రజల కొరకు సేవ చేసిన ఆయన “1986 జూలై 6’న ప్రజలకు శాశ్వతంగా దూరమయ్యారు. ఇప్పుడు ఆయన లేకపోవచ్చు కానీ ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు సజీవంగానే ఉన్నాయి. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు జయరాం ప్రేమ్ కుమార్ అమలనాతమ్,కేశన్న రామకృషా?,

# ముఖ్యమంత్రి పిలుపుతో పీ4కి అనూహ్య స్పందన

**సొంత డబ్బులతో కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి ప్రసాద్ సీడ్స్ సంసిద్ధత**

**లిఫ్ట్ స్కీం నిర్మాణానికి రూ. 10 కోట్ల వితరణ ఇస్తామన్న ప్రసాద్ సీడ్స్ చైర్మన్ ప్రసాద్**

**కొమ్మమూరు లిఫ్ట్‌తో కాకుమాను మండలంలో 5,315 ఎకరాలకు సాగునీటి స్థిరీకరణ**

**రైతుల కోసం లిఫ్ట్ నిర్మాణానికి ముందుకు వచ్చిన**

**ప్రసాద్ ఔదారాన్ని అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశం**



**అమరావతి, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 5 పల్లె వెలుగు :** అట్టడుగున ఉన్న పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన పీ4 కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. ముఖ్యమంత్రి పిలుపు మేరకు... పేదలకు చేయూతను అందించేలా పీ4 కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు సంపన్నవర్గాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు మార్గదర్శకులుగా ఉండి...బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో ఏకంగా సొంత నిధులతో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మించి ఇవ్వడానికి గుంటూరు జిల్లాలో ఒక పారిశ్రామిక వేత్త ముందుకు వచ్చారు. గుంటూరు జిల్లా కాకమాను మండలంలో రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కెనాల్ ద్వారా నీటి సౌకర్యం ఉన్నా... చివరి భూములకు నీరు అందడం లేదు. ఇక్కడ లిఫ్ట్ నిర్మిస్తే ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయి. దీంతో ఈ సమస్యను పరిష్కరించడానికి పి4పై సిఎం ఇచ్చిన పిలుపును అందుకుని ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ ముందుకు వచ్చారు. తమ సొంతూరులో రైతులు సాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడం ప్రముఖ విత్తన తయారీ సంస్థ ‘ప్రసాద్ సీడ్స్’ యాజమాన్యాన్ని కదిలించింది. సమస్య పరిష్కారం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రభుత్వంతో భాగస్వాములు అవుతామని ఈ మేరకు ప్రసాద్ సీడ్స్ చైర్మన్ కారుమంచి ప్రసాద్ ముఖ్యమంత్రిని కలిసి వివరించారు. కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మాణానికి రూ.10 కోట్లు వితరణ ఇస్తామని చెప్పారు. తద్వారా తమ సొంతూరు కాకుమాను గ్రామంతో పాటు ఆ చుట్టుపక్కల గ్రామాల్లో సాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ప్రసాద్ వితరణ ఎంతోమందికి సూార్తి** కారుమంచి ప్రసాద్ సూచించిన విధంగా కొమ్మమూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు డీపీఆర్ సిద్ధం చేసి, త్వరగా అనుమతులు ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రసాద్ అందించే ఆర్థిక సాయం ద్వారా లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. సొంత గ్రామంలో రైతులకు మేలు చేసేందుకు పెద్దమనసుతో ప్రసాద్ ముందుకు రావడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. తాను ఏ ఆలోచనతో అయితే పి4 విధానాన్ని ప్రకటించానో.... దాన్ని అర్థం చేసుకుని వివిధ వర్గాల ప్రజలు ముందుకు రావడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తోందని సిఎం అభిప్రాయ పడ్డారు.

**4 దశాబ్దాలు గా సీడ్స్ బిజినెస్** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను గ్రామానికి చెందిన కారుమంచి ప్రసాద్ 4 దశాబ్దాలుగా విత్తన వ్యాపారంలో ఉన్నారు. 1995 నుంచి ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన సహాయం చేస్తూ వస్తున్నారు. పెదనందిపాడు లిఫ్ట్ స్కీంను పూర్తి చేయడానికి 1995లో ఆయన ఆర్థిక సాయం అందించారు.

**కొమ్మమూరు లిఫ్ట్ ఇలా...:** 43 కి.మీ పొడవున్న కొమ్మమూరు కాలువలో చివరి 10 కి.మీ. మేర భూములకు ఎన్నాళ్లగానో సాగునీరు సరిగ్గా అందడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి కాకమాను దగ్గర కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ ను నిర్మించాల్సి ఉంది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాకారమైతే కాకమాను, బీకే పాలెం, అప్పాపురం, గరికపాడు, కొండపాతూరు గ్రామాల్లోని సుమారు 5,315 ఎకరాలకు పుష్కళంగా నీరు అందుతుంది. అలాగే కాకమాను మండలంలో ప్రజలకు తాగునీటి సమస్య తీరుతుంది. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి 10 కి.మీ. పొడవునా చివరి ఆయకట్టు వరకు 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 100 అడుగుల వెడల్పుతో కాలువ అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా ఈ ప్రాజెక్టుకు సాయం చేసేందుకు ప్రసాద్ ముందుకు రావడంతో ప్రభుత్వం కూడా అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయనుంది.

# భారత రాజ్యాంగ నిర్మాణంలో జగ్జీవన్ రామ్ ది కీలక పాత్ర

## ఘనంగా డా. బాబూ జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 5** భారత రాజ్యాంగ నిర్మాణంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని, ఆత్మవిశ్వాసం అనే ఆయుధంతో కులం పొరల్ని చేదించుకుంటూ... భారతదేశ రాజకీయాలలో.. అంచలంచలుగా ఎదిగి అట్టడుగు వర్గాల ప్రజల ప్రతినిధిగా అత్యున్నత పార్లమెంటేరియన్ గా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న ఏకైక వ్యక్తి డా.బాబూ జగ్జీవన్ రామ్ అని డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్ యస్.దేవ సహాయం, చైర్మన్ పరెగెల భాస్కర్ లు పేర్కొన్నారు. శనివారం స్థానిక కెవిపిఎస్ కార్యాలయం నందు ఉత్సవ కమిటీ కో –ఆర్డినేటర్ కదిరికోట ఆదెన్న అధ్యక్షతన డా.బాబూ జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహనీయుని చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ...1946 డిసెంబర్ లో 389 మంది ఉద్దండులతో ఏర్పాటైన రాజ్యాంగ పరిషత్తులో.. రాజ్యాంగ నిర?య సభ సభ్యులుగా ఎన్నికైన ప్రముఖులు జవహర్ లాల్ నెహ్రూ,మహమ్మద్ అలీ జిన్నా, శ్యాం ప్రసాద్ ముఖర్జీ, ఎం.ఆర్.జయకర్, డా.బి.ఆర్. అంబేద్కర్ లతో పాటు డా. బాబూ జగ్జీవన్ రామ్ కూడా ఎన్నికయ్యారని తెలిపారు. రాజ్యాంగ నిర?య సభలో అధిక ప్రాధాన్యత కలిగిన కమిటీలైన రూల్స్ కమిటీ, అడ్వైజర్ కమిటీ, మైనార్టీ సబ్ కమిటీ, కేంద్ర రాజ్యాంగ కమిటీలలో డా.బి.ఆర్. అంబేద్కర్ తో పాటు డా. బాబూ జగ్జీవన్ రామ్ సభ్యులుగా ఉండి కీలక పాత్ర పోషించిన ఫలితంగానే తన సోదరుడు, అసమాన ప్రతిభావంతుడు డా.బి.ఆర్. అంబేద్కర్ కు 1947 ఆగస్టు 29న రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకునేందుకు తన వంతుగా గాంధీ,నెహ్రూ, పటేల్ వంటి మహా మహులను ఒప్పించిన ఘనత జగ్జీవన్ రామ్ కే దక్కిందని కొనియాడారు. రాజ్యాంగంలో అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనపై రూపొందించిన ఆర్టికల్ 17ను రాజ్యాంగంలో లేకుండా చేసే ప్రయత్నాలను, కుట్రలను తీవ్రంగా అడ్డుకోవడమే కాకుండా రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లను కార్యరూపంలోకి తేవడానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.1971 డిసెంబర్ 3న బంగ్లాదేశ్ పై పాకిస్తాన్ సైనిక దాడి నేపథ్యంలో 14 రోజులు పాకిస్తాన్ పై భీకర పోరు సాగించి యుద్ధ సమయంలో సైనికులతో కలిసి తిరుగుతూ యుద్ధం పాకిస్తాన్ భూభాగంలో మాత్రమే జరగాలని భారత్ భూభాగంలో కాదని ఉద్బోధిస్తూ సైన్యంలో ఒక సైనికుడిగా మెలిగి పాకిస్తాన్ ను ఓడించి బంగ్లాదేశ్ ఆవిరాహేనికి బాటలు వేసి, భారత్ సైన్యం సాధించిన మొదటి యుద్ధం దళితుడైన జగ్జీవన్ రామ్ నాయకత్వం జరిగింది కావడం ఒక చారిత్రాత్మక విషయమని కొనియాడారు. అర్థ శతాబ్ద తన రాజకీయ జీవితంలో కేంద్ర మంత్రిగా అనేక శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తూ.. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డి. బాలయ్య, ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ రుద్రాక్షల పెద్దయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు జి. ఆనంద్ చైతన్య మాదిగ, మాల ఉసేని, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, గంజహల్లి మహదేవ్ మాదిగ,ఎరుకల కృష?,యస్.రాజు, సోగనూరు ఆనందరావు, కనకవీడు రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని, కలుగొట్ల మాల రాజా రమేష్, రుద్రాక్షల దస్తగిరి, సుమాల అంతోని, లతో పాటు వివిధ గ్రామాల ప్రతినిధులు ఆర్ అండ్ బి ప్రభు కుమార్, కూలూరు ఇసాక్, అల్వాల నాగరాజు, కదిరికోట అశోక్ ఆర్ట్స్, గురజాల దేవరాజు, కె. తిమ్మాపురం మల్లేష్, కందనాతి దేవదాసు, కంబలదిన్నె రాముడు, పూల చింత నగేష్, హాలహర్వి బూదూరు ప్రకాశం, సోగ నూరు తిమ్మన్న, గార్లదిన్నె ప్రకాశం, గంగవరం శాంతిరాజు, బనవాసి జేమ్స్, కోటేకల్ బాలస్వామి, కడివెల్ల పరమేష్, ఇబ్రహీంపురం యేసు రాజు, దేవబెట్ట హనుమంతు, టి. సోమల గూడూరు రాజు, ఎరుకల శివ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడమే మా లక్ష్యం

### కరస్పాండెంట్ మట్టదశరథం గౌడ్



వెల్దండ,ఏప్రిల్,06 పల్లె వెలుగు పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడమే చైతన్య హై స్కూల్ లక్ష్యమని కరస్పాండెంట్ మట్ట దశరథం గౌడ్ అన్నారు,రాఘయిపల్లి చైతన్య హై స్కూల్ వార్షికోత్సవ మరియు అన్యువల్ డే ఘనంగా నిర్వహించారు,ఈ సందరరేగా చిన్నారులుఆధునిక,సాంస్క ృతిక, జానపదం న ృత్యాలతో అదరగొట్టారు,అనంతరం కరస్పాండెంట్ దశరథం గౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థుల కోసం తీసుకుని నిర?యాలను, అనుభవాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని,తల్లిదండ్రుల సహకారం,నిషా?తులైన ఉపాధ్యాయ బ ృందం క ృషితో పిల్లలకు మంచి నడవడిక, విలువలను నేర్పించవచ్చునా అన్నారు,పాఠశాల పురోగతికి తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని రాష్ట్ర,జిల్లా, మండల స్థాయిలో తిరుగులేని 10 ఫలితాలలో పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు,తల్లిదండ్రులుగా పిల్లల పట్ల శ్రద్ధ, ప్రేమ బాధ్యతతో వివరించడం చాలా అవసరమని అన్నారు, ఈ కార్యక్రమంలో హెడమాస్టర్ భీమమ్మ, మల్లేష్, క ృష?య్య, లింగం,సీమ, శామి, ప్రవళిక ,లలిత, గీత,తదితరులు పాల్గొన్నారు

## పుట్టినరోజు వేడుకలకు హాజరైన డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5నంది పత్రిక ఈరోజు హనుమకొండలోని పద్మాక్షమ్మ గుట్ట ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) స్టేట్ స్పోక్ పర్సన్, హైకోర్టు న్యాయవాది శ్రీ మాదాసు మొగిలయ్య గారి 61వ పుట్టినరోజు వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య . ఈ సందరరేగా మాట్లాడుతూ నిజాయితీకి, నిస్వార్ధానికి నిలువెత్తు రూపం అయిన మొగిలయ్య గారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో పరిపూర?ంగా వారి శేష జీవితం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య గారిని ఆలయ నిర్వాహకులు ఘనంగా ఆహ్వానించగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి కోమాండ్ల శ్రీనివాస్, వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు రవికిరణ్, నగేష్, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం హనుమాన్ మిత్రమండలి ఆధ్వర్యంలో మాదాసు మొగిలయ్య హైకోర్టు అడ్వకేట్ ని మిత్రమండలి గందె క ృష? తోట కనక రాములు అంబటి కుమారస్వామి సత్తు ప్రభాకర్ ఆకుతోట సంజీవ కర్రు దశరథ్ కుమార్ కనుకుంట్ల రవికుమార్ మెరుపుల మనోహర్ ఉడుతన పోయిన పాపయ్య తదితరులు పాల్గొని ఘనంగా శాలువాలతో సత్కరించారు.

## బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రాం.



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 5పల్లె వెలుగు ) మహనీయుల ఆశయాలను అనుసరిద్దాం.... రవి చందర్ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి అని, మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి మహోత్సవాలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీ) సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి చందర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పలు వర్గాల అభివ ృద్ధి కోసం ఎనలేని క ృషి చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి స్వాతంత్రం రాకముందే భారత ఉప ప్రధానిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో ఎనలేని క ృషి చేశారని, 1974 సంవత్సరంలో కరువు ఏర్పడడంతో ఆహార సంక్షోభాన్ని నివారించటానికి శాఖను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనం నుండే వెనుకబడిన ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ వర్గాల అభివ ృద్ధి కోసం క ృషి చేసిన మహనీయుడని, మొదటి తరుణంలోనే దేశానికి ఉప ప్రధానిగా పనిచేశారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఎస్సీ కార్పొరేషన్ తుల రవి, ఎస్సీ డెవలప్మెంట్ లక్ష్మణ్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపీడీవో రామక ృష?,పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఛత్తీస్ గఢ్ మావోయిస్టు నక్సల్స్ 86 మంది లొంగుబాటు

### లొంగిపోయిన నక్సల్స్ కు పునరవాస చెక్కును అందిస్తున్న ఐజీ చంద్రశేఖర్ రెడ్డి



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 5 ( పల్లె వెలుగు ) ఛత్తీస్ గఢ్ కు చెందిన 86 మంది మావోయిస్టు పార్టీ నక్సలైట్లు తెలంగాణా పోలీసుల ముందు శనివారం లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెంలోని పోలీస్ బెటాలియన్ ఆఫీసులో మల్టీ జోన్ -1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ముందు ఆయా సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయినవారిలో 20 మంది మహిళా నక్సల్స్ కూడా ఉన్నారు. జనజీవన స్రవంతిలో కలిసిన మొత్తం నక్సలైట్లలో 81 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఐదుగురు ములుగు జిల్లా పోలీసుల క ృషితో లొంగిపోయారు. వీరిలో ఏరియా కమిట మెంబర్లు 4, పార్టీ సభ్యులు నలుగురు, మిలీషియా సభ్యులు 27, మిలీషియా కమాండర్ 1, కమిటీ సభ్యులు 8, డీఏకెఎంఎస్ సభ్యులు 20, సీఎన్ఎంలు 13, జీఆర్డీలు 9 మంది చొప్పున ఉన్నారు. ఆయా నక్సలైట్లు ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్, పూజారి కాంకేర్ తదితర ప్రాంతాలకు చెందినవారే. తెలంగాణా ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఆపరేషన్ చేయూత' కార్యక్రమానికి ఆకర్షితులై మావోయిస్టు నక్సల్స్ లొంగిపోయినట్లు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. లొంగిపోయిన నక్సలైట్లకు తక్షణ పునరావాస చర్యల్లో భాగంగా ఒక్కొక్కరికి రూ. 25 వేల నగదును అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణా ప్రాంతానికి చెందిన పెద్ద నాయకులు జనజీవన స్రవంతిలో కలిసినట్లయితే వారికి ప్రత్యేక నగదు, ఇతర పునరావాస సదుపాయాలను కల్పించడానికి పోలీసు శాఖ క ృషి చేస్తుందని ఐజీ ప్రకటించారు.

## మొక్కజొన్ననకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీలపై కేసులు చేస్తాం : జాటోత్ హుస్సేన్ నాయక్

### మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.... గిరిజనులు అమాయక రైతులు..... అధికారులు అలసత్వం వహించదు..... హుస్సేన్ నాయక్




ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 5 ( పల్లె వెలుగు ములుగు జిల్లాలో పలు రకాల కంపెనీల మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయిన గిరిజనులు అందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీలపై రానున్న రోజులలో కేసులు వేస్తామని ఆయన హెచ్చరించారు. శనివారం ఆయన వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ అమాయక గిరిజనులను ఆసరుగా చేసుకొని కొన్ని కంపెనీల యజమానులు నకిలీ విత్తనాలు సరఫరా చేసి అన్ని విధాలుగా నష్టం చేశారని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యాజమాన్యాలు నకిలీ విత్తనాలను పంపించేసింది వాస్తవమేనని ఒప్పుకొని నేటి వరకు నష్టపరిహారం చెల్లించుకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని, ఆదివాసి గిరిజనులు నష్టపోతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం ఏ చర్యలు తీసుకుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను వివరాలను సేకరించి తక్షణమే నష్టపరియం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడం జరిగిందని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యజమానియాలతో పలు దఫాలుగా చర్చలు జరిపి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, ఎమ్మార్వో లక్ష్మీ రాజనర్సు , జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, రైతులు, ఆయా సంబందిత అధికారులు పాల్గొన్నారు.



## రామప్ప ను సందర్శించనున్న మిస్ వరల్డ్ టీం

### మే 14న యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను సంఘర్షనున్న మిస్ వరల్డ్ టీం



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 5 ( పల్లె వెలుగు ) ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నది ఆ సందరరేగా పర్యాటకశాఖ అభివ ృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి ఐపీఎస్ మరియు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ సాంస్క ృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరిక ృష? మరియు పర్యాటక అభివ ృద్ధి సంస్థ అధికారులు జిల్లా పర్యాటక శాఖ అధికారి కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు మరియు జిల్లా అధికారులు తో ఈరోజు మిస్ వరల్డ్ బ ృందం విజిట్ గురించి ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలి వచ్చిన వారికి ఏ విధంగా మన రామప్ప కాకతీయుల ప్రగతిని వాళ్ళకి ఏ విధంగా చూపెట్టాలి మరియు సరస్సులో బోటింగ్ కాటేజ్ విజిట్ చేయడం టెంపుల్లో కల్చరల్ ప్రోగ్రామ్ వీటన్నిటికీ సంబంధించి ఏ విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పర్యవేక్షించారు కలెక్టర్ మరియు పర్యాటకశాఖ ఎండి జిల్లా అధికారులకు ఎవరే పనులు చేయాలో వారందరికీ సూచనలు ఇచ్చారు దీని తర్వాత మళ్లీ హైదరాబాదులో స్మిత సబర్వాల్ మేడం దగ్గర మీటింగ్ తీసుకొని ఫైనలైజ్ చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పర్యాటక అభివ ృద్ధి సంస్థ అధికారులు పురావస్తు శాఖ అధికారులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి

### ఘన నివాళులర్పించిన డైరెక్టర్ ప్రకాష్



పల్లె వెలుగు / జహీరాబాద్ : రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ మరియు స్టడీ హాల్ డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ సమసమాజ స్థాపన కోసం తపించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందరరేగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.డైరెక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కుల వివక్షపై పోరాడారు.స్వాతంత్ర్య ఉద్యమంలో , స్వాతంత్రం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ సూార్తివంతమైన సేవలు అందించారు.కేంద్రంలో 30 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారు.ఉపప్రదానిగా పని చేశారు.బాబుజిగా ప్రసిద్ధి చెందిన ఆయన దళితుల అభ్యున్నతికి , సామాజిక సమానత్వం కోసం పోరాడారు అని తెలియచేశారు

## నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి

### ఘన నివాళులర్పించిన ఎం ఆర్ పి స్ అధ్యక్షుడు శంకరి కుమార్



పల్లె వెలుగు / జహీరాబాద్ / కోహీర్ : జహీరాబాద్ , కోహీర్ మండలం , నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు , గ్రామ పెద్దలు సమసమాజ స్థాపన కోసం తపించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందరరేగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కుల వివక్షపై పోరాడారు.స్వాతంత్ర్య ఉద్యమంలో , స్వాతంత్రం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ సూార్తివంతమైన సేవలు అందించారు.కేంద్రంలో 30 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారు.ఉపప్రదానిగా పని చేశారు.బాబుజిగా ప్రసిద్ధి చెందిన ఆయన దళితుల అభ్యున్నతికి , సామాజిక సమానత్వం కోసం పోరాడారు అని తెలియచేశారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు , యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడమే శ్రీవివేకవర్ధిని లక్ష్యం.

### పాఠశాల పురోగతికి తల్లిదండ్రుల సహకారం మరువలేనిది. తిరుగులేని పది ఫలితాలతో ప్రత్యేక గుర్తింపు. తల్లిదండ్రుల సమావేశంలో కరస్పాండెంట్ యాకాంతం గౌడ్.





కేసముద్రం, ఏప్రిల్ 05(పల్లె వెలుగు : పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడమే శ్రీ వివేకవర్ధిని పాఠశాల లక్ష్యమని కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. వారి శ్రేయస్సును కాపాడడానికి తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల పురోగతికి తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో తిరుగులేని పది ఫలితాలతో పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. తిమ్మంపేట గ్రామంలో పాఠశాలకు నూతనంగా నిర్మించిన శ్రీవివేకవర్ధిని హైస్కూల్ ప్రాంగణంలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులను ఉద్దేశించి యాకాంతం గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థుల కోసం తీసుకునే నిర?యాలను, అనుభవాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులుగా పిల్లల పట్ల శ్రద్ధ, ప్రేమ బాధ్యతతో వ్యవహరించడం చాలా అవసరం అన్నారు. సమావేశానికి సుమారు 1500 మంది తల్లిదండ్రులు హాజరవగా తల్లిదండ్రుల సహకారం, నిషా?తులైన ఉపాధ్యాయ బ ృందం క ృషితో పిల్లలకు మంచి నడవడిక, విలువలను నేర్పించవచ్చన్నారు. సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన విద్యార్థుల సాంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, డైరెక్టర్లు గడ్డమీది నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ గారి యొక్క జన్మదిన వేడుకలు



వెల్దండ ఏప్రిల్ 05 (నాగర్ కర్నూల్) బాబూ జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి కార్యక్రమం వెల్దండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఈదులపల్లి అనిల్ కుమార్ మరియు ఉపాధ్యక్షుడు సిరసనగండ్ల శేఖర్ మరియు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మరియు కొయ్యల పుల్లయ్య ఎండి రషీద్ జంగిల్ నిరంజన్ తాండ్ర జంగయ్య జంగిలికొండలు ఈదులపల్లి శ్రీనివాసులు రేవెల్లి రాజు సిరిసినగండ్ల శ్రీను దాసరి మహేష్ రామక ృష? తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది

## కొప్పు ఎర్రయ్య మాడుగుల వెంకటయ్య ఆధ్వర్యంలో భీమ్ దీక్ష పోస్టర్ రిలీజ్.



ఈనెల 13న తలకొండపల్లి ఎక్స్ రోడ్లో నిర్వహించే బీమ్ దీక్ష కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంగిల్ నిరంజన్ పోలరాజు కాటుక సహదేవ్ మాడుగుల క ృష?య్య పోల శ్రీనివాస్ పోలే హరిక ృష? రాజు పెరుమల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత గుడికి విరాళం అందచేత



కేసముద్రం, ఏప్రిల్ 05 (పల్లె వెలుగు : కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి తండా లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న దుర్గామాత ఆలయ నిర్మాణానికి కేసముద్రం పట్టణానికి చెందిన బానోతు భిక్షపతి రూ.10 వేల 116 విరాళాన్ని శనివారం నిర్మాణ బాధ్యులకు అందజేశారు. గుడికి విరాళం అందచేసినందుకు ఆలయ నిర్మాణ కమిటీ భాద్యులు భిక్షపతికి క ృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ నెల 20న గుడి ప్రారంభోత్సవ కార్యక్రమం, 21న బోనాలు, 22న సహపంక్తి భోజనాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటి భాద్యులు తెలిపారు.

# గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

**జాటోతు హుస్సేన్ నాయక్- జాతీయ ఎస్ టి కమీషన్ మెంబర్**






ములుగు జిల్లా బ్యూరో :( ఏప్రిల్ 5 ( పల్లె వెలుగు ) ములుగు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర మరియు ఇతర ఉన్నత శాఖ అధికారులతో జాతీయ ఎస్ టి కమీషన్ మెంబర్ శ్రీఎం జాటోతు హుస్సేన్ నాయక్ గారు ప్రత్యేకంగా గిరిజన సమస్యలు మరియు రైతుల సమస్యలపై సమావేశం అయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతాల్లో వ్యవసాయమే జీవనాధారంగా మట్టితల్లిని నమ్ముకొని జీవిస్తున్న రైతులకు బ్యాంక్ అధికారులు మరియు ప్రభుత్వం లోన్ లు ఇవ్వాలి...!! ఏజెన్సీ ప్రాంతాల్లో అర్హులైన వారికే మాత్రమే ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలి...!! భారత దేశ భవిష్యత్తు అయినా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...!! ఇప్పటికీ కొన్ని గ్రామాలకు 3 ఫెష్ విద్యుత్ సదుపాయం లేదు...అలాంటి సమస్యలను పరిష్కరించి రైతులకు అండగా ఉండాలని అధికారులను ఆదేశించారు...!! ఐ టి డి ఏ ద్వారా రైతులకు వ్యవసాయ పనిముట్లు మరియు ఇతర రుణాలు అందించాలి...!! కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం కింద ఇండ్లు ఇస్తుంది...!! ప్రతి ఒక్కరికీ కడుపునిండా అన్నం పెట్టాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తుంది...!! అమాయక గిరిజన రైతుల పట్ల గాని - గిరిజన విద్యార్థుల పట్ల ఎవరైనా అక్రమ కేసులు బనయించాలని చూస్తే తప్పకుండా రైతులకు ఎన్ సి ఎస్టి అండగా ఉంటుంది.

## టి ఎస్ జే యూ జిల్లా ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ వలి



జయశంకర్ జిల్లా: ఏప్రిల్ 5: (పల్లె వెలుగు ) తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(ఎన్.యూ.జే.ఐ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ వలిని నియమించినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ శనివారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొమ్మటి రవీందర్ సమక్షంలో వలికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతంగా నియమితులైన మొహమ్మద్ వలి మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి , హక్కుల సాధనకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్, జగన్, మారపెల్లి చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి




ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 5 (పల్లె వెలుగు ములుగు జిల్లా ఇంచర్ల గ్రామం నందు రేపు శ్రీరామనవమి సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఇంచర్ల గ్రామంలోని దేవుని గుట్ల యందు మహా వైభవంగా అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నారు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణ అక్షితలు స్వీకరించి అన్నప్రసాదాన్ని స్వీకరించి సీతారాముల కళ్యాణాన్ని భక్తులు కల్లారా చూసి తరించాలని కోరుతున్నాము భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని విజయవంతం చేయాలని పూజారి ముడుంబ రఘునాథ చార్యులు తెలిపారు

# కిషన్ రెడ్డిపై రాజాసింగ్ విమర్శలు.. స్పందించిన బండి సంజయ్

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం వ్యవహారానికి సంబంధించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఉద్దేశించి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, వ్యక్తిగత ఆలోచనలకు అనుగుణంగా నిర?యాలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. తన సిఫార్సులను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం ఎల్లప్పుడూ ఆమోదించలేదని ఆయన తెలిపారు.

అదే సమయంలో ఆయన రాజాసింగ్‌పై ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీకి రాజాసింగ్ అంకితభావంతో, కష్టపడి పనిచేసే నాయకుడని అన్నారు. అయితే పార్టీ అంతర్గత విషయాలపై మీడియా ముందుకు రావొద్దని, పార్టీలోనే చర్చించుకోవాలని సూచించారు. పార్టీలోని చిన్న చిన్న అంతరాలను బయటకు తీసుకువచ్చి పెద్దగా చేయకూడదని అన్నారు. అలాంటి చర్యలు పార్టీకి నష్టం చేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




నాగల్ గిద్ద మండలం ఏప్రిల్/5/ పల్లె వెలుగు నాగల్ గిద్ద ఎంపీడీవో కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం.... భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం తో పాటు ఎంపీడీవో కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వరరావు ఆర్ఐ హనుమంత్ రెడ్డి ఏపీవో మురళీకృష? సిబ్బంది పాల్గొన్నారు

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి



కేసముద్రం, ఏప్రిల్ 05 పల్లె వెలుగు : కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ రవి మాట్లాడుతూ అణగారిన వర్గాల నుంచి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలోని అసమానతల మీద అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేసి ఈ దేశంలోనే ఉత్తమమైన దేశ ఉప ప్రధానమంత్రిగా ఎన్నో సేవలు అందించారని, బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరుగని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, సోమారపు మదర్, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ, అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షులు జల్లంపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు, సీనియర్ నాయకులు మంద సాయిబాబా, అన్నెపాక వెంకన్న, మిట్టగడుపుల జలంధర్, సిపిఎం పార్టీ నాయకులు జల్లే జయరాజు, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు గద్దల ఏకస్వామి, బెల్లంపల్లి సుధాకర్, పానుగంచి సుధాకర్, వల్లందాస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి లో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ బి/ ఏప్రిల్/5/ పల్లె వెలుగు ) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన లిపట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు మాజీ ఉప ప్రధాని సమసమాజ స్థాపనకై కృషిచేసిన కృషివలుడు అని ఆయన కొనియాడారు కులవ రహిత సమాజం కోసం కొట్లాడిన వీరుడు వారు చేసిన సేవలను మనం ఎప్పుడు మరిచిపోలేనివని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ , తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,రమేష్ చౌహాన్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, సర్దార్ నాయక్ మాజీ జడ్పీటీసీ,శంకర్ ముదిరాజ్, బాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,కిషన్ నాయక్, తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఎంసిపిఐ కోమటిపల్లి గ్రామ కార్యదర్శిగా సపావత్ లింబ నియామకం.




కేసముద్రం, ఏప్రిల్ 06 పల్లె వెలుగు ఇనుగుర్తి మండలం లోని కోమటిపల్లి ఎంసిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా సపావత్ లింబా ను నియమించినట్లు ఎంసిపిఐ కేసముద్రం మండల కార్యదర్శి మర్రిపెల్లి మొగిలి ప్రకటించారు. కోమటిపల్లిలో శనివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములతో రూ.20 వేల కోట్లను సమకూర్చుకుందని అరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ భూములను అమ్ముకోవడానికి ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ భూములను నిరుపేదలు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు ఇళ్ళ స్థలాలుగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బోళ్ల అబ్బయ్య, నాగేల్లి రఘు, బానోతు లక్ష్మి, బానోతు ఈరు, గణేష్, నాగరాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గాజుల స్వప్న సంవత్సరీకానికి హాజరైన నాయకులు.



కేసముద్రం, ఏప్రిల్ 05 పల్లె వెలుగు : కేసముద్రం మున్సిపాలిటీ లోని విలేజ్ కేసముద్రంకు చెందిన న్యూస్ తెలంగాణ పాత్రికేయులు గాజుల రవి, తన భార్య గాజుల స్వప్న సంవత్సరీకం శనివారం తమ స్వగృహమైన నెల్లికుదురు మండలం రామన్నగూడెంలో నిర్వహించారు. ఈ సంవత్సరీకానికి మండల బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు, మాజీ మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీష్ నాయక్, పిఎసిఎస్ ధన్నసరి డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, శివలాల్ లు హాజరై గాజుల స్వప్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని స్వప్న చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు

# అణగారిన వర్గాలకు అద్భుతమైన ప్రతినిధి.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

మహనీయుల ఆశయాలను అనుసరిద్దాం ఈరోజు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి ములుగు మండల్ ప్రెసిడెంట్ వీరమల్ల రాము మాట్లాడుతూ... జగ్జీవన్ రామ్ బీహార్‌లోని చాంద్వాలో ఒక దళిత కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి బ్రిటిష్ సైన్యంలో ఉన్నాడు కానీ తరువాత దానిని విడిచిపెట్టి తన స్వస్థలంలో వ్యవసాయ భూమిని సంపాదించాడు.

అతను సమీపంలోని అర్రా పట్టణంలో తన పాఠశాల విద్యను కొనసాగించాడు, అక్కడ అతను మొదటిసారి వివక్షను ఎదుర్కొన్నాడు. అతన్ని ‘అంటరానివాడు’గా పరిగణించారు మరియు వేరే కుండ నుండి నీరు త్రాగవలసి వచ్చింది. జగ్జీవన్ రామ్ దీనికి వ్యతిరేకంగా కుండను పగలగొట్టి నిరసన తెలిపాడు. అప్పుడు ప్రిన్సిపాల్ పాఠశాల నుండి ప్రత్యేక కుండను తీసివేయవలసి వచ్చింది. 1925లో, జగ్జీవన్ రామ్ పండితుడు పండిట్ మదన్ మోహన్ మాలవ్యను కలిశాడు మరియు ఆయన ద్వారా ఎంతో ప్రేరణ పొందాడు. మాలవ్య ఆహ్వానం మేరకు, ఆయన బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చేరాడు. విశ్వవిద్యాలయంలో కూడా జగ్జీవన్ రామ్ వివక్షను ఎదుర్కొన్నాడు. ఇది సమాజంలోని ఒక వర్గంపై జరుగుతున్న సామాజిక బహిష్కరణకు వ్యతిరేకంగా నిరసన తెలపడానికి అతనికి ప్రేరణనిచ్చింది. అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి షెడ్యూల్డ్ కులాలను కూడా ఆయన సంఘటితం చేశారు.

బిహెచ్‌యులో పనిచేసిన తర్వాత, ఆయన కలకత్తా విశ్వవిద్యాలయంలో చేరి 1931లో బి.ఎస్సీ. డిగ్రీని పొందారు. ఆయన సంస్థాగత నైపుణ్యాల కారణంగా సుభాష్ చంద్రబోస్ చేత గుర్తింపు పొందారు. 1935లో, ఆయన ఆల్-ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ఏర్పాటుకు సహాయం చేశారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు, అక్కడ ఆయన అణగారిన వర్గాలకు ఒక అదుతేమైన ప్రతినిధిగా ప్రశంసలు అందుకున్నారు. 1935లో, ఆయన హిందూ మహాసభ సమావేశంలో తాగునీటి బావులు మరియు దేవాలయాలు అంటరానివారికి తెరిచి ఉండాలని ప్రతిపాదించాడు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా పాల్గొని, క్విట్ ఇండియా ఉద్యమంలో జైలు పాలయ్యారు . జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు, జగ్జీవన్ రామ్ దాని అతి పిన్న వయస్కుడైన మంత్రి అయ్యాడు. స్వాతంత్ర్యం తరువాత, ఆయన దేశ మొట్టమొదటి కార్మిక మంత్రిగా నియమితులయ్యారు. ఆయన రైల్వేలు, ఆహారం మరియు వ్యవసాయం, రవాణా మరియు కమ్యూనికేషన్లు, నీటిపారుదల మరియు రక్షణ వంటి అనేక ఇతర మంత్రిత్వ శాఖలను కూడా నిర్వహించారు. ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు 1971లో ఇండో-పాకిస్తాన్ యుద్ధం జరిగింది. అత్యవసర పరిస్థితి తర్వాత మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రి అయినప్పుడు ఆయన భారతదేశ ఉప ప్రధానమంత్రి కూడా అయ్యారు.

జగ్జీవన్ రామ్ 1936 నుండి 1986 వరకు పార్లమెంటు సభ్యుడిగా నిరంతరాయంగా ఉన్నారు మరియు ఇది ప్రపంచ రికార్డు. భారతదేశంలో అత్యధిక కాలం (30 సంవత్సరాలు)



కేబినెట్ మంత్రిగా పనిచేసిన వ్యక్తిగా కూడా ఆయన మరొక రికార్డును కలిగి ఉన్నారు. ఆయన సామాజిక సమానత్వం మరియు అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం పోరాడిన వ్యక్తి. ఆయన జూలై 6, 1986న మరణించారు. ఆయన దహన సంస్కారాల స్థలంలో ఆయన స్మారక చిహ్నానికి ‘సమత స్థల్’ అని పేరు పెట్టారు. అని గుర్తు చేశారు

## ములుగు శారద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 5( పల్లె వెలుగు ) ములుగు జిల్లా అబ్బాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో శారదా మల్టీస్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపు మరియు ఉచిత కంటి వైద్య శిబిరం ను అబ్బపూర్ గ్రామంలో నిర్వహించి మొత్తం70కు పైగా మందికి పరీక్షలు చేయగా అందులో 34 మందికి గాను కంటిచూపు లోపన్ని గుర్తించి వారికీ ఆపరేషన్ చేయించుకోవాలని డాక్టర్ ప్రశాంత్ నాయక్ సూచించటం జరిగింది. వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులతో మాట్లాడుతూ యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమ్ యాప్ లకు అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ





బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన, ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడి కుటుంబాలకు దూరమవలసి వస్తుందని . ఈ సందర్భంగా డాక్టర్ పోరిక ప్రశాంత్ నాయక్ మాట్లాడుతూ.. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, యువతకు పదేపదే విన్నవిస్తున్నాను బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని, ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉ న్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ విద్యార్థులు యువతకు సూచించారు ఈ వైద్య శిబిరంలో హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ పోరిక ప్రశాంత్ నాయక్ మరియు కంటి డాక్టరు పి ఆర్ ఓ నవీన్ సిస్టర్ బి వెన్నెల పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన బేడబుడగజంగం సంగారెడ్డి జిల్లా సలహాదారులు మాదినం అంజయ్య




పల్లె వెలుగు / జహీరాబాద్: ఈ రోజు బేడ బుడగ జంగాలు మాదినం అంజయ్య ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతినీ పురస్కరించు కొని పస్తాపూర్ లోని బాబు జగ్ జీవన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగదీశ్వర్, పస్తం తుల్జారాం , కడమంచి హన్మంతు, మాదినం దశరథ్, కడమంచి ఎల్లయ్య,హోనరాశి బేతాలు,బల్వాటి రమేష్, ప్యార్ల నాగేష్,దశరథ్, దుర్గా ప్రసాద్, కడమంచి అంజయ్య, మాదినం శివప్రసాద్, తది తరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com